ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు ఎన్నో వచ్చాయి
గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు చాలా ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 283

శనివారం 18-1-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 7 నయాపైసలు





జాంజిబార్‌లోని అమెరికన్ దౌత్యఉద్యోగి అరెస్టు

తమ ప్రభుత్వంలో జోక్యం కల్పించు కుంటున్నట్లు అధ్యక్షుని ఆరోపణ

అమెరికన్ పౌరు లందరి గృహనిర్బంధం

జాంజిబార్, జనవరి 17 : అమెరికా రాయబార వ్యవహర్త శ్రీ ఫ్రెడరిక్ పి. పికార్డ్‌ను. జాంజిబార్‌లో నివాసం వుంటున్న అమెరికా పౌరులందరిని గృహ నిర్బంధంలో వుంచుతున్నట్లు నిన్న జాంజిబార్ అధ్యక్షుడు శ్రీ అబీద్ కరూమే ప్రకటించారు.

శ్రీ కరూమే ఈ విషయాన్ని శ్రీ పికార్డ్‌ను కలుసుకొని ఆయనకు స్వయంగా తెలియజేశారు.

శ్రీ పికార్డ్‌ను ఒక్కనినే గాక, జాంజిబార్‌లోని అమెరికన్ కార్యాలయంలో తృతీయ కార్యదర్శిగా వున్న శ్రీ డొనాల్డ్ శే. పీటర్సన్‌ను కూడా ఇట్లాగే ఈ ప్రభుత్వం అరెస్టుచేసినట్లు అమెరికా విదేశాంగశాఖకు వర్తమానం అందినట్లు వాషింగ్టన్ నుంచి వస్తున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

శ్రీ పికార్డ్, శ్రీ పెటర్‌సన్‌ల అరెస్టులను గూర్చిన వార్తలను వైర్‌లెస్‌లో అమెరికా రాయబారి కార్యాలయంగూడా ప్రకటించింది. అమెరికా పత్రికల విలేకరులను గూడా-ఒక నల్లురిని-జాంజిబార్ ప్రభుత్వం నిర్బంధంలోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది. కాని అ తర్వాతఆనలేఖరులలోఇద్దరినివదిలిపెట్టినట్లు వార్తలువచ్చాయి.

జాంజిబార్‌కు ఈవ్యవహారంలో అధికేషణ తెల్పాలంటే అమెరికాకు ఒక చిక్కువచ్చి పడింది. ఈకొత్త ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించలేదు. అందువల్ల బ్రిటన్‌ద్వారా ఈ అధికేషణ అందజేయబడవచ్చు ననుకుంటున్నారు.

ఇప్పుడు అమెరికాతో మిగిలివున్న కాసిని సంబంధాలనుకూడా జాంజిబార్ తెంచివేసుకున్నట్లు, అధ్యక్షుడు శ్రీ కరూమే అమెరికా రాయబార వ్యవహర్తను కలుసుకున్న సందర్భంలో ఆయనకు తెలియజేశారు.

శ్రీ కరూమే శ్రీ పికార్డ్‌ను ఒక హోటలులో కలుసుకున్నారు. "మీరు మా ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం చేసుకున్నారు" అని ఆయన శ్రీ పికార్డ్‌కు చెప్పారు.

ఆ సందర్భంలో జాంజిబార్ విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్ రహ్మాన్ మహమ్మద్ (ఉరఫ్ "బాబు") కూడా అధ్యక్షుడు శ్రీ కరూమేతో వున్నారు. ఆయన అప్పుడు "ఈ అమెరికన్‌లతో కాలయాపనం చేయడం ఏమిటి? వారితో మనకు ఎటువంటి సంబంధమూ లేదు" అని అన్నారట.

ఈ ఇద్దరు హోటలులోకి కొంత సాయుధ బలాన్ని వెంటబెట్టుకుని వెళ్ళారు.

జాంజిబార్‌లో ఇంకా మిగిలివున్న అమెరికన్ పౌరుల ప్రతిపత్తిగూర్చి అడిగి తెలుసుకుందామని అధ్యక్షుడు శ్రీ కరూమేతో ఈ సమావేశంలో శ్రీ కరూమే ఈ గృహనిర్బంధం సంగతి తెలియజేసి ఈ అందరు ఎవరి ఇండ్లలో వాళ్ళు వుండవచ్చనిరి. కదిలేందుకు వీలులేదు. అన్నారు.

ఈ మాటలు అంటూ ఆయన ఒక చేతిని కిడికిలిగా బిగించి, రెండోచేతి అంచేతిని మోదుతూ చెప్పారట.

ఇప్పుడు ఈ అరెస్టులను గురించినవార్త అమెరికాకు ఆదుర్సులానే! లోగా అమెరికా రాయబారిద్వారా తెలియవచ్చినట్లు తెలుస్తున్నది. టాంగనీకా స్టాండర్డ్ పత్రిక సంపాదకుడు ఆ రాయబారితో తమకు అందిన వార్తలనుబట్టి ఈ సంగతిని తెలియజేశారట.

జాంజిబార్‌లో పూర్వప్రభుత్వంలో పని చేసిన మంత్రులను నిర్బంధిస్తారు, వారి భవిష్యత్తు ఏమిటో చెప్పలేం అని తెలుపుచున్న ఫిర్యాదు సాగ్దల్ బాగ్దాదీకోర్టు నిన్న పత్రికా విలేకరులకు తెలియజేశారు.

"వారిలో ఎవరిని నేను ఉరితీయను" అన్నారు.

జాంజిబార్‌లో ఇప్పటికి జరుగుతున్నదంగా నడిపించింది రాయసే. ఈయన వయస్సు 32 సంవత్సరాలు. ఇప్పటికూడా తమ పబ్లిక్ కామన్వెల్త్‌లోనే ఉంటుందని, జారి, పరిపాలన చేస్తుంది అంటే కి ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛా సార్వభౌమత్వాలను సాధించుటకు తమ లక్ష్యమనగూడా ఈ సందర్భంలో ఆయన ఉటంకించారు.

ఏ స్వేచ్ఛకుముందరిలో నిలబడుటం కెట్టు కోము అన్నారు.

ఇటు పార్టీలన్నా, శ్రీ కరూమే అన్నా అటు కోరుకోవాలి అని కోరుకున్నారట్లే వెల్లడించారు.

జాంజిబార్ స్థితిగతులుగూర్చి నెమ్మదిగా అప్పుడు తెలుసుకుంటూవెళ్ళవచ్చు. అక్కడి భారతీయులయోగక్షేమాలపరిణామాలు చేయు తగిలంతా చేస్తున్నామని న్యాయంలో ఉన్నవారు భారత హైకమిషన్ కార్యాలయం ఉద్యోగి ఒకరు పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

ఈ వ్యవహారంలో హైకమిషనర్ శ్రీ ఎల్. కె. ఝాలాల్, ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. ఎం. నిడంగాల కలుసుకున్నట్లు వార్తలున్నాయి.

కలకత్తాలో పరిస్థితి

ట్రాములు బస్సుసర్వీసులు తిరిగి ప్రారంభం

కలకత్తా, జనవరి 17 : కలకత్తా పరిసరాల్లోని పరిస్థితి నేడుకూడా ప్రశాంతంగా ఉన్నదిగా ఇప్పుడు యథాస్థితి వెంకొని నేటికి మూడవరోజు. కర్ఫ్యూ అమలులోఉన్న కలకత్తా, 24 పరగణాలు నాడియా జిల్లాల్లోని ఏ ప్రాంతాలలోకూడా ఎటువంటి అల్లర్లు జరిగినట్లు నేటి మధ్యాహ్నంవరకు ఎట్టి వార్తలుదాలేదు.

ఆఫ్రిషియాదక్షిణఅమెరికారాజ్యాలతో సామ్రాజ్యవాద వ్యతిరేక మహాసభ

నుక్రుమా-చౌ సమష్టి ప్రకటన: సరిహద్దు వివాద శాంతియుత పరిష్కారానికి విజ్ఞప్తి

అక్రా, జనవరి 16 :

ఆఫ్రికా-ఆసియా, దక్షిణ అమెరికాప్రజలు 'సామ్రాజ్యవాదుల వ్యతిరేక సమావేశాన్ని' జరపటం 'వాంఛనీయం' అని ఘనా అధ్యక్షుడు శ్రీ నుక్రుమా, చైనాప్రధాని శ్రీ చౌ-ఎన్-లై నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ చౌ ఘనా పర్యటనను ముగించుకుని నేడు హాలీ పర్వతనను లక్రాసుంచి బయలుదేరిన తర్వాత ఒక ప్రకటన జారీచేయబడింది.

శ్రీ చౌ ఘనాలో ఆయిదు రోజులు పర్యటించారు. ఆ సమయంలో ఆయన శ్రీ నుక్రుమాతో 10 గంటలసేపు అధికార, అనధికార చర్చలు జరిపినట్లు అంచనా వేయబడింది.

ఆణ్వస్త్రాల అభివృద్ధి, వినియోగాలను నిషేధిస్తూ, ప్రస్తుత ఆణ్వస్త్రాలు, వాటి నిల్వలను పూర్తిగా నాశనం చేయగోరుతూ ఒక అంతర్జాతీయ ఒప్పందాన్ని సాధించే లక్ష్యంతో ప్రపంచ రాజ్యాధినేతలు సమావేశం కావటం ప్రయోజనకారిగా ఉంటుందని ఉభయ నాయకులు భావించారు.

చైనా-భారత సరిహద్దు వివాదాన్ని గూర్చి వీరు సవిస్తరంగా చర్చించారు. ఈ వివాదం శాంతియుతంగా పరిష్కారం కాగలదనే నమ్మకం, ధృఢత్వం, కొత్తరకం వలసవత్వంనుండి నిర్వర్తమవుతున్నదని, సామ్రాజ్యవాదుల దురాక్రమణ, యుద్ధవిధానాలవల్ల గట్టిపోటుం జరిగినప్పటికీ ప్రపంచంలో శాంతి శీఘ్రతరంగా నిర్వర్తమవుతుందని ఉభయనాయకులు భావించారని ప్రకటన తెల్పింది.

శ్రీ చౌ నేడు ఘనానుండి బయలుదేరి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు మాలీ అధ్యక్షుడు శ్రీ మొదిబో కెయిటా స్వాగతమిచ్చారు. అనేక రాయబారులుకూడా హాజరైనారు. కాని ఫ్రెంచిరాయబారి శ్రీ ఎం. ఫ్రెన్సాయ్ వెబాల్స్, అమెరికా రాయబారి శ్రీ సిరియల్ పోండ్స్ రాలేదు.

శ్రీ చౌ, మాలీఅధ్యక్షుడు విమానాశ్రయం నుండి కారులో వెళ్ళారు. త్రోవలో 21 మైళ్ళు పొడుగున వేలాదిమంది మాలీవాసులు చౌ-ఎన్-లై, మాలీవారాంసుపూపురూ ఆయనకు స్వాగతమిచ్చారు.

ఉభయదాయకులు రెండుసార్లు అధికార చర్చలు జరుపుతారని భావిస్తున్నట్లు, అధ్యక్షుడు కార్యాలయం తెలుపుతున్నది.

మధ్య ముఖముఖి సంప్రతింపులను సాధించే లక్ష్యంతో కొలంబోసమావేశానికు లరు తటస్థ రాజ్యాలు జరిపే 'శాంతియుత కృషి'కి తాము సహకారాన్ని కొనసాగిస్తామని వారు తెల్పారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో సంబంధాలకు స్వస్తి చెప్పాలని ప్రకటన అన్ని రాజ్యాలకు విజ్ఞప్తి చేసింది. ఆంగోలా మొదలైన 13 ఆఫ్రికన్ వలస ప్రజలకు 'దృఢసహాయాన్ని' ప్రకటించింది.

ప్రకటనలో చైనా-రష్యా సిద్ధాంత వివాదాన్నిగూర్చి ప్రస్తావింపబడలేదు. శ్రీ చౌ ఘనాను పర్యటిస్తున్న సమయంలో మనా ఈ విషయంలో ఎటువంటి సూచనలేలేని ఘనావార్త పత్రికలు స్పష్టంచేశాయి.

ఈ సమయంలో మానవానికానికి ఎదురవుతున్న పెద్ద ప్రమాదం 'సామ్రాజ్యవాదం, వలసతత్వం, కొత్తరకం వలసతత్వంనుండి నిర్వర్తమవుతున్నదని, సామ్రాజ్యవాదుల దురాక్రమణ, యుద్ధవిధానాలవల్ల గట్టిపోటుం జరిగినప్పటికీ ప్రపంచంలో శాంతి శీఘ్రతరంగా నిర్వర్తమవుతుందని ఉభయనాయకులు భావించారని ప్రకటన తెల్పింది.

విపరీత శీతువు

న్యూఢిల్లీ, జనవరి 17 : ఉత్తర భారతదేశం అంతా మూడురోజులనుంచి విపరీతమైన చలిబాధకు గురి అవుతున్నది. ఇంకా ఒకటి రెండురోజులు ఈబాధ తప్పదని వాతావరణ శాస్త్రజ్ఞులు అంటున్నారు.

బుధవారంరాత్రి ఢిల్లీనగరం 39 డిగ్రీల ఈమధ్య ఎన్నడూ ఎక్కువగాలేని చలిని అనుభవించింది. ధౌల్‌పూర్‌లో, పాలంలో జీరోడిగ్రీకి తిరుగనను 3,3 డిగ్రీలూ, జుద్రజంగ్‌లో 2,3 డిగ్రీలూ శీతలాన్ని రికార్డుచేశాయి. దీనితో ఇంతో అంతో పరిస్థితి సఫ్దర్‌జంగ్ వాతావరణకేంద్రంలో 1935 జనవరి 16 న మాత్రమే రికార్డు అయింది.

ఆ రాత్రి పోలీసుగస్తీ బృందాలు. నగరం వివిధ భాగాలలో రోడ్డుపక్కను నిదురిస్తూ, కొద్దుబారిపోయిన వారిని ముగ్గురిని చేరదీసి పట్టుకు బేర్చారు. 'పనికూడా చలి ఎక్కువగా వుంటూ వుండటంవల్ల జనం ఆరుబయటకు రావటంలేదు. ఇందువల్ల వర్తక వ్యాపారాలు నుంచగించాయి. కాఫీహోటళ్ళు, సినిమాహాలులు చాలా ఖాళీగా వుంటున్నాయి. మార్కెట్టు చక్కగా ప్రకాశిస్తున్నాకూడా తరి జాంగిరజనులాడుతూనే నుంచి.

ఆర్థికాభివృద్ధికి మరో 15 ఏళ్లపాటు ఇబ్బందే

భారత పరిస్థితిపై మెహతా వ్యాఖ్య : తీవ్రచర్యలవల్ల లాభంలేదని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 16 : ఆర్థికరంగంలో తీవ్రమైన మార్పులకు ఆగ్నేయ ఆసియాలో కొన్ని రాజ్యాలలో ప్రయత్నాలు జరిగినవికాని అచ్చట పురోగతి కానరాలేదని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ పేర్కొన్నారు. ఆదేశాలలో ఆర్థికభారం పెరిగినదన్నారు.

ప్లానింగ్ కమిషన్‌క్లబ్‌లో ఆయన ప్రసంగిస్తూ బర్మాలో చాలా పరీక్షలను జాతీయం చేశారుకాని ఆర్థికరంగంలో యింకా పురోగతి కానరాలేదన్నారు.

ఇండోనేషియాకూడా తీవ్రమైన మార్పులు పట్ల మొగ్గుకలిగి వున్నదికాని అచ్చటవరిస్థితి అలాగే వున్నదన్నారు.

పెద పెద్ద మార్పులు ఒక్కసారంగా కొన్ని పరిణామాలను లేపివేయటం సత్ఫలితాలకు వరిమైన విధానాలు ఎన్ను కొనడమే ముఖ్యమన్నారు.

బర్మాలో సాయుధ బలాలను వినియోగించి చెప్పదగిన సత్ఫలితాలు సాధించలేక పోయారన్నారు.

ఇండోనేషియాలో సాయుధదళాలు కృషి చేసి, ప్రజాస్వామిక పద్ధతులు వినియోగించి సంతృప్తికరమైన ఫలితాలు సాధించలేక పోయారన్నారు.

చైనాలో సహా దక్షిణ, ఆగ్నేయ ఆసియా రాజ్యాలలో ఏ విధానాలు ఆర్థిక వ్యవస్థను సుపటిష్టం చెయ్యగలవో యింకా నిర్ధారణ కాలేదని అన్నారు.

పోతే పాకిస్తాన్‌లో సైనిక నాయకత్వంలో పెట్టుబడిదారీ విధానాలు లేదా మితవాద పద్ధతులు అనుసరించారు కాని అచ్చట ఫలితాలు సంతృప్తికరంగా లేవన్నారు.

భారత్ ఒక ప్రత్యేక విధానాన్ని అనుసరించి ఆర్థికసమస్యం పరిష్కారానికి ప్రయత్నిస్తున్నదని, సామ్యవాదం ఇంకొంచెం పుండాలఉన్నదని తగ్గించాలా అన్న అంశాలపై చర్చ జరుగుతున్నదని శ్రీ మెహతా తెల్పారు.

అభ్యుదయ కార్యక్రమంలో నిమగ్నులై వున్నవారు అమర్చినవి సౌకర్యంగా పరిశీలించుకొని మంచిదైనవి గమనిస్తూ వుండదగు వన్నారు.

అమెరికా బియ్యం

64 వేల టన్నుల విక్రయానికి నిర్ణయం

బొంబాయి, జనవరి 16 : 'శాంతికోసం ఆహారం' కార్యక్రమం క్రింద భారతదేశానికి 78 లక్షల 31 వేల డాలర్లు విలువచేసే బియ్యాన్ని సరఫరా చేయడానికి అమెరికా వ్యవసాయశాఖ వారు అనుమతించారు.

పి. ఎల్. 480 క్రింద ఈ అనుమతి ఇవ్వబడింది. దీనితో దాదాపు 64 వేల టన్నుల మరబియ్యాన్ని భారత్‌కు ఈ మొత్తంతో సరఫరా చేస్తారు.

జనవరి 21, మార్చి 15 తారీఖుల మధ్య అమ్మకం కాంట్రాక్టులు వ్రాసుకున్న వారివద్ద అమెరికా వ్యవసాయశాఖ పై మొత్తంతో ఈ బియ్యానికి అర్హులు ఖరీదును చెల్లిస్తుంది.

ముగ్గురి మృతి

గుంటూరు, జనవరి 17 : పేదరపేట్ల నుండి గుంటూరుకు వస్తున్న లారీలో ఒకలారీ ఢీకొన్న ఫలితంగా కారుడ్రైవరు అందులోని మరొకవ్యక్తి శ్రీ వి. సీతాపతి. శ్రీ పానుమయ్య అనేవారు మరణించారు.

అదనపుశిస్తు రద్దుకు ప్రత్యక్షచర్య

ముఖ్యమంత్రికి నోటీసు ఇవ్వాలని అఖిలపక్ష కార్యాచరణసంఘం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 17 : ప్రభుత్వముచేత ఆదనపు భూమిశిస్తుచట్టమును రద్దుచేయించి భూమిలేని పేదవారికి ఇంజర్లను పంచిపెట్టించే నిమిత్తము రాష్ట్రవ్యాప్తముగా ప్రత్యక్ష చర్యను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రికి నోటీసు ఇవ్వాలని అఖిలపక్ష కార్యాచరణ సంఘంవారు గత రాత్రి నిశ్చయించారు. నోటీసు ముసాయిదాను నేటి సాయంత్రము సిద్ధరము చేస్తారు.

అఖిలపక్ష కార్యాచరణసంఘం నిన్న సాయంత్రము ఇక్కడ శ్రీ తెన్నేటి విశ్వనాథము అధ్యక్షతను సమావేశమైంది.

శ్రీయుతులు టి. నాగిరెడ్డి, సుంకాం మొహియుద్దీన్, వై. వి. కృష్ణారావు, బద్దం ఎల్లారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, భవానీప్రసాద్, గిరిప్రసాద్ యం. యల్. ఎ., డి. గోపింధరాజులు యం. యల్. పి. పర్వతరెడ్డి యం. యల్. ఎ. నేమురవల్లి శ్రీ కృష్ణ, అరుట్ల రామచంద్రారెడ్డి, పి. విశ్వేశ్వరరావు (శాసనసభ్యులు) కార్యాలు జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు శ్రీ వెన్నా స్వామిరెడ్డి సమావేశానికి వచ్చినవారిలో వున్నారు.

ఆంధ్రప్రదేశ్ జనసంఘం పక్షాన శ్రీ యల్. వి. ఎన్. శర్మ పరిశీలకులుగా సమావేశానికి హాజరయ్యారు.

ప్రారంభములో కార్యాచరణసంఘంకన్వీనరు శ్రీ వెన్. కె. కృష్ణారావు జిల్లాల్లో జరుగుతున్న పరిణామాలను ఎరుకు చేశారు. ప్రత్యక్షచర్యను ప్రారంభించే సందర్భములో ముఖ్యమంత్రికి జారీచేయ దలచిన నోటీసును చర్చించారు.

మద్రాసు చమురు శుద్ధి కర్మాగారం

49% వాటాలు తీసుకోటానికి ఏస్సో సమ్మతి

బొంబాయి, జనవరి 16 : మద్రాసులో చమురు శుద్ధి కర్మాగారాన్ని నిర్మించటానికి భారత ప్రభుత్వానికి సమర్పించిన తమ ప్రతిపాదనలో 'ఫిఫ్టీ' కంపెనీ, తక్కువ వాటాగా 49 శాతం తీసుకోవాలని అనాదిస్తామని సూచించినట్లు తెలుస్తున్నది.

ఒక పబ్లిక్ కంపెనీగా నిర్మించబడాలని ఏస్సో ప్రతిపాదించిన ఇరువురి పక్షాల ప్రతిపాదనలు పరిశీలించి ఈ ప్రతిపాదనలు ముందు ఆ సమస్య లేవనెత్తినట్లు తెలియజేయబడింది.

పోతే అమెరికాలో ఇది ఎన్నికలసంవత్సరం. అందువల్ల అదేసంగతి ఈ ఒప్పందం సమావేశాన్నిగూర్చి పోటీపడటం తగదని నిశ్చయించబడింది.

నూనె శుద్ధిచేయడానికి అంతర్జాతీయ సంస్థ కర్మాగారాన్ని నిర్మించటానికి అమెరికాకు వాగ్దానం సంపాదించాలని అలోచన జరిగింది. దాని ఇప్పుడు ఆ ఆలోచన చేయకుండుకున్నారు.

విదేశాంగశాఖ బాగ్లాకా?

ఇందిరాగాంధీకా!

పనిభారాన్ని తగ్గించుకుంటూ త్వరలో నెహ్రూ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 17, భారత విదేశాంగ మంత్రిగా ప్రస్తుతం విద్యామంత్రిగా పనిచేస్తున్న శ్రీ ఛాగ్లాను నియమించి, ప్రధానమంత్రి తన పనిభారాన్ని తగ్గించుకోవాలని కొందరు సూచిస్తున్నారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హోం మంత్రిగా నియమించి, అయన ఎవ్వరినా పనిచేసే అవకాశాన్ని కల్పించాలని, శ్రీమతి ఇందిరాగాంధీని విదేశాంగశాఖ మంత్రిగా నియమించాలని ఢిల్లీలంతా వెలువడే కొందరిపత్రికలు సూచించాయి.

అయితే శ్రీమతి గాంధీని మంత్రివర్గంలోకి తీసుకోవడం ఇష్టపడకపోతే, ఆ పదవిని శ్రీ నెహ్రూయే స్వీకరించి అమోదించవలసి అవసరమున్నదని అంటున్నారు.

అందుమీదట శ్రీ చాగ్లాను ఈ విదేశాంగశాఖను అప్పగిస్తే, అయనకుండన్న మూడవ ప్రధానంలోకి వచ్చింది.

శ్రీ నెహ్రూ అనారోగ్యంవల్ల త్వరితగతిన కోలుకుంటున్నారు. ఇప్పుడు ఆయన తమ సమావేశాలలో ఎల్లాగా పాల్గొంటున్నట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే ఇప్పటికీ ఆయన కాలుకు కాగుగా పడుతూ తమ పనిభారాన్ని తగ్గించుకుని వ్యవహారాలను పిన అనత్యం విధిగా నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం

విదేశాంగ కార్యకలాపాల సమన్వయం వ్యవహారంలో ప్రధాని బాధ్యతలను శ్రీ నందా నిర్వహిస్తున్నారు. అర్థికశాఖ వ్యవహారాలను అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చూస్తున్నారు.

మన అభివృద్ధిని కృపినిబట్టే పూర్ణసాయిలో విదేశీ సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, జనవరి 17:

మనం మన అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా అమలు జరుపుకుంటూ తగిన ఫలితాలను చూపించినప్పుడే మిత్రదేశాలు పూర్ణపుస్థాయిలో సహాయాన్ని చేయడానికి ముందుకు వస్తాయన్న రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ వాదంతో భారతప్రభుత్వం ఏకీభవించినట్లు తెలుస్తున్నది.

ఢిల్లీలో మంతనాలు పూర్తిచేసుకొని రాయబారి శ్రీ నెహ్రూ వాషింగ్టన్‌కు బయలుదేరుతున్నారు. అయన ఇప్పుడు 15 రోజులపాటు మంతనాలు సాగించారు.

మార్చి 10 వ తేదీనాడు పారిస్‌లో జరిగే బహుపక్షాలు సమావేశం అవుతుంది. ఈ సమావేశం ఏ విధంగా జరగనున్నదనే విషయాన్ని శ్రీ నెహ్రూ ఇప్పుడు తెలుసుకోగలరు.

ఈ సమావేశంలో మన పంచవర్షప్రణాళిక 100 కోట్ల డాలర్ల సహాయాన్ని పొందిన విధంగా ఇప్పుడు ఇదుపు సహాయాన్ని కలుగజేయడానికి అపూర్వపుస్థాయిలో ఈ సహాయాన్ని పొందడానికి ముందుకువస్తాయి. శ్రీ బి. కె. నెహ్రూ ఈ విషయాన్ని ఢిల్లీకి గట్టిగా నమ్మచెప్పారు. ఢిల్లీగూడా అయన అంచనాను అమోదించింది.

ఈ సందర్భంలో త్వరితగతి ప్రణాళికలాలను సమర్థంగా అమలు పరుచుకుంటూ మిగిలిపోయిన పనులు పూర్తిచేయడానికి ఇదుపు పెట్టుబడి అవసరమని ఆయన తెలియజేశారు.

ఇప్పుడు ఇదుపుపెట్టుబడి అవసరమైన పరిస్థితులలో ఒక్కసారిగా ఇదుపు పెట్టుబడి అవసరమైనట్లు తెలుస్తున్నది.

ఒక పని పూర్తయినట్లయితే ఏస్సో ప్రణాళికలోనే 25 శాతం ఇదుపు పెట్టుబడి కర్మాగారాలు లక్ష్యాలుగా కర్మాగారాలు కలిగిన దైతాల కర్మాగారము ఆస్పత్రి ప్యాక్టరీలు ఉన్నాయి అయితే పరిశ్రమలూ ఒక పని సరిగా ఫ్యాక్టరీ, కారు మొదలైన పరిశ్రమలు నెలకొల్పడమే తేలికగా ఉన్నదని అభిప్రాయపడింది.

నూనె శుద్ధిచేయడానికి అంతర్జాతీయ సంస్థ ఏర్పడే కర్మాగారాన్ని గూర్చిగూడా అమెరికాకు వాగ్దానం సంపాదించినట్లు అలోచన జరిగింది. దాని ఇప్పుడు ఆ అలోచన చేయకుండుకున్నారు.

నర్తనశాల

శత వినోత్సవ సందర్భమున మాచిత్రమిత్రులకు మనఃపూర్వకంగా సూచకంచి. విజయవంతమొనర్చిన నటీనటులకు సాంకేతిక ప్రవీణులకు, స్టూడియో యజమానులకు డిస్ట్రిబ్యూటర్లకు థియేటరు యజమానులకు ప్రత్యేకించి విశేషాభిమానాలు చూపించిన సమీక్షక ప్రేక్షక ప్రజానీకానికి మామనఃపూర్వక కృతజ్ఞతాభివందనాలు అర్పిస్తున్నాము.

ఈ శుభసందర్భమున మద్రాసు త్యాగరాయనగరు కేసంతెలుగు హైస్కూలుకు మ॥ 5000/- విరాళమొసంగుటకు సంతసించుచున్నారము.

ఇట్లు
రాజ్యం పిక్చర్స్ నిర్మాతలు
శ్రీధరరావు-రాజ్యం

* వర్గ ప్రకటనలు *

వ్యాపారము

సిమెంటు ఫ్యాక్టరీలకు, స్టౌండరీలకు, ఫెర్టిలైజర్లు మొదలగువాటికి సెలైన్ జిప్సం నేరుగా సొల్యుషన్స్ నుండి పొందుటకు మాకు వ్రాయండి: పారమౌంట్ ట్రేడింగ్ & ఎక్స్‌పోర్టు కో, 546, పూసమల్లి హైరోడ్డు, మద్రాసు-3.

తెల్లని మచ్చలు

మా సీరాబుటి కొద్దిరోజులు వాడినచో నయమగును. తెల్లమచ్చలు పోయిన పాదాచర్మం రంగు వచ్చును. ఒక సీసా మందు రు. 10.

SHRI GIRJA PHARMACY 193
P. O. Katrisarai (Gaya)

దండకారణ్య-బలంగిర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు
టెండరు నోటీసు

No. KB/55/64 తేది 10-1-64

కొత్తవలస మరియు సింహాచలము మధ్య సెక్షన్ I మరియు II లలోని మట్టిపని జరిపించుట, చిప్పని మరియు పెద్దసంచేల నిర్మాణమును, ఇతర నానావిధములైన పనులై నిర్దిష్టతపారములో సీలువేయబడిన టెండర్లను అనుభవధరులయిన కంట్రాక్టర్లవద్ద నుండి కోరబడుచున్నవి.

తేది 3-3-64మ॥ 3 గం॥వరకు టెండర్లు అందుకొనబడి, అదేరోజు మ॥3-30 గంటలకు ఆ క్రింది సంబంధముదారు ఆఫీసు నందు టెండర్లను తెరువబడును.

(1) డిపాజిట్టు చేయవలసిన ఎర్నెస్టు సొమ్ము సెక్షన్-I కి రు. 4,288/-
సెక్షన్-II కి రు. 3,827/-

(2) టెండరులోపాటు పంపవలసిన సెక్యూరిటీడిపాజిట్టు సెక్షన్-I కి రు.12,865/-
సెక్షన్-II కి రు. 11,483/-

పైన తెలిపిన పనికొరకు కంట్రాక్టు షరతులతోకూడిన టెండరు డాకుమెంట్లు కావలసిన వారు చీఫ్ క్యాషియర్, డి. బి. కె. రైల్వేప్రాజెక్టులు, వాల్తేరు, (ఆర్.ఎస్.) వారికి పేట్టు ఒకటికి రు10/-(పది రూపాయలు మాత్రం) (విరుగు జమరాదు) స్వయముగా గాని లేక పనియార్థరుద్వారా గాని నగదుగా చెల్లించి, పొందిన రశీదును ఈ క్రింది సంతకముదారు వారి ఆఫీసులో, దాఖలువరిచి 2-3-1964 తేదీవరకు డాకుమెంట్లను పొందవచ్చును.

చీఫ్ ఇంజనీరు,
దండకారణ్య-బలంగిర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు ఆర్.ఎస్.

దండకారణ్య-బలంగిర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు
టెండరు నోటీసు

నెం. కెబి/50/63 తే 7-12-63 నకు సవరణ

కొత్తవలస-బైలదిల్లా కొత్త రైల్వే లైను నిర్మాణపు పనులకై పిలిచిన టెండరు నోటీసు నెం.కెబి/50/63 తేదీ7-12-63 నందు తెలిపినరీతిగ సంతెరంకై 80', 60', 40' మరియు 30' క్లియర్ వెడల్పులో మేజైన కాంక్రీటు జెక్ పైపు దూలాలు తయారుచేసి సప్లయి చేసి వెలకొల్పుటకై అందుకొనబడు టెండరు తేదీయు తేదీ 21-1-64 మ॥ 3 గంటలనుండి తేది 13-2-64 మ॥ 3 గంటలవరకు పొడిగించడమైనది. వాటిని అదేరోజు మ॥ 3-30 గంటలకు తెరువబడును. కంట్రాక్టు షరతులు పత్రాలలో గూడిన టెండరు ఫారములకు రోఖింగా రు. 10/- (పది రూపాయలు మాత్రము) చెల్లించి తేది 12-2-1964 వరకు పని చేయు ఏదినములలోనైనను పొంద వచ్చును. ఈ సొమ్ము తిరిగి రాదు.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,
దండకారణ్య-బలంగిర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు-వాల్తేరు-ఆర్. ఎస్.

నటరాజ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు:
నెం. 144 (తాత్కారికం), ప్లాట్ నెం. 2, మాక్స్‌టెర్ రోడ్, సికింద్రాబాదు-3.

వాటాదార్లకు నోటీసు

పై కంపెనీ ప్రథమ వార్షిక సర్వసభ్య సమావేశము నెం. 144 (తాత్కారికం) ప్లాట్ నెం. 2, మాక్స్‌టెర్‌రోడ్, సికింద్రాబాదు-3 నందలి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో, 1964 ఫిబ్రవరి 10 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు జరుగగలదనియు, సదరు సమావేశములో, 1956 కంపెనీల చట్టములోని 173 వ సెక్షన్ననుసరించి, వాటాదారులు కందరికీ వేరువేరుగా పంపబడియున్న నోటీసు మరియు వివరణ స్టేటుమెంటునందు తెలిపి యున్నవ్యవహారము ఏషయమై సమాలోచనలు జరుపబడుననియు, ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

గమనిక: (1) కంపెనీ సభ్యుల రిజిస్టర్ 1-2-1964 తేదీనుండి 10-2-64 వరకు (రెండు దినములు కలిసి) మూసియుంచబడును.

(2) సమావేశమునకు హాజరై వోటుచేయగల హక్కుగల వ్రతి సభ్యుడు తనకు మారుగా ఒక ప్రాక్సీని పంపవచ్చును. సదరు ప్రాక్సీ కంపెనీ సభ్యుడుగా నుండనక్కరలేదు.

(బోర్డు ఉత్తర్వులతో)
సికింద్రాబాదు 15-1-1964 } పి. సూర్యనారాయణ, డైరెక్టర్.

రజకవృత్తి సహకార సంఘాలకు సహాయం

చీరాల, జనవరి 8: రజకవృత్తి సహకార సంఘాల స్థాపనను ప్రోత్సహించుటకు ప్రారంభ దశలో వాటికి కొంత డబ్బు సహాయంగా ఇచ్చే విషయమై ప్రణాళికా సంఘంతో చర్చలు జరిపి, ఏ విధంగా సహాయం చేయుట మన్నది నిర్ణయించి త్వరలో ఉత్తర్వులు జారీ అయ్యేటట్లు చూడగలనని కేంద్ర సమాజ వికాస, సహకార శాఖా ఉపమంత్రి శ్రీ ఎన్. డి. మిశ్రా ఆంధ్రప్రదేశ్ రజకజన సేవా సంఘాధ్యక్షుడు శ్రీ వేమవరపు వేంకటేశ్వర్లుకు వ్రాసిన లేఖలో తెలియజేశారు.

సవరణ నోటీసు

కోటప్పకొండ దేవస్థానం
నర్సరావుపేట, గుంటూరు జిల్లా.

తేది 14-1-1964 ఆంధ్రపత్రిక 2వ పేజీలోని పై దేవస్థానము నోటీసునందు, 1964వఫర్లి ఉత్సవములకు లాకు హక్కులు దేవస్థానం మేనేజరు గారిచే నేరు నేయు తేదీ 21-2-64 అని ప్రకటించబడియున్నది. సదరు తేదీ 21-1-64 గా సవరించి చదువు కొనగోరబడమైనది. మేనేజరు.

టెండరు నోటీసు

జిల్లా పరిషత్తు, కాకినాడ

తూర్పుగోదావరి జిల్లాపరిషత్‌వారి యీ మాస్యములోనున్న అన్న సత్రములకు తేది 1-4-1964 లగాయతు 31-3-1965 తేదీ ఆఖరు వరకు కావలసిన భోజన సామగ్రి లేక వంట సామగ్రి సప్లయి చేయుటకు సీలు చేసిన టెండర్లు వ్రతి సత్రమునకు వేర్వేరుగా 4-2-64 వ తేది సా॥ 4-00 గంటల వరకు తీసుకొనబడును.

వివరములకు, టెండరు ఫారములకు జిల్లా పరిషత్తు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) డి. పి. వెంకయ్య,
శ్రీకటరీ, జిల్లా పరిషత్, కాకినాడ

2 వ వారం సెలెక్ట్ (మద్రాసు)
ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, జానకి, గుమ్మడి, నాగంతి, ఎస్. వి. రంగారావుగారలు నటించిన
"మంచిమనసులు"
(తెలుగు) — కొత్త ప్రింటు

రిజిస్టర్డు చిత్రకూట కొండమూలిక
28-1-64 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరంతో) తీసికుంటేఉబ్బసం, రొమ్ముపడిశం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot U.P.

లక్ష్యోత్తమ బ్యాట్స్‌మన్‌కు ఉద్దేశించబడిన మద్రాసు జూనియర్ ఛాంబర్ ట్రాఫీని, భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు అధ్యక్షులు బరోడా మహారాజా, బి. కె. కుందరంకు బహూకరించినప్పటి చిత్రం.

క్రీడారంగం:

గుంటూరు టెన్నిస్
కృష్ణన్, రష్యన్ ఆటగాళ్ళ విజయం

గుంటూరు, జనవరి 17: ఇచ్చట జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నిన్న ఉదయం సోవియెట్ ప్రముఖ ఆటగాడు శ్రీ సెర్జిలికజెవ్ హైదరాబాద్ మేటి ఆటగాడు శ్రీ ఎన్. పి. మిశ్రాను 6-2, 3-6 6-3 గేములలో ఓడించి సెమిఫైనలులో అడుగుపెట్టారు.

భారత ఛాంపియన్ శ్రీ రామనాథన్ కృష్ణన్ నేటి ఉదయం తొలిసారి ఈ పోటీలో పాల్గొన్నాయి. నిన్న యిచ్చటకురాగా ఆయనకు ఆంధ్ర టెన్నిస్ అభిమానులు మనంగా స్వాగతనిచ్చారు. శ్రీ కృష్ణన్, హైదరాబాద్ ఆటగాడు ఎన్. ఎస్.మిశ్రాపై 6-0, 6-1 గేములలో విజయముందారు.

పోలీస్ స్టేడియమ్‌లో ఈ పోటీలు జరుగుతున్నవి.

నేడే జరిగిన డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్ మ్యాచిలో రష్యనులు శ్రీ సెర్జాయ్ లికజెవ్, శ్రీ సివఖిన్ జైత్రేయ లటగాళ్లయిన భగవాన్‌దాస్, కృష్ణారావులను 6-1, 6-0 గేములలో ఓడించివేశారు.

జూనియర్‌లకు జరిగిన సెమి ఫైనలు పోటీలో శ్రీ పి. ప్రభాకర్ (గుంటూరు) శ్రీ జె. భాస్కర్‌పై 5-7,6-2,6-3 గేములలో గెలుపొందారు.

నిన్న డబుల్స్‌మ్యాచిలో హైదరాబాద్ సోదరులు గోపాల్‌గుప్త, మురాగిన్‌లను 6-3,6-2 గేములలో ఓడించారు. బన్వారీలాల్, వినయధావన్‌లు ఏస్. జె. రామమూర్తి, నాగలక్ష్మి రెడ్డిలపై 6-1,7-5 గేములలో గెలుపొందారు.

సోవియెట్ మేటి ఆటగాళ్లలో ఐదవవాడయిన సివఖిన్, వినయధావన్‌ను (బెంగాల్) 8-6,6-2 గేములలో లోబరచుకొన్నారు.

విజయవాడ విద్యార్థి ఘనత

దేశం మొత్తంపై జూనియర్‌లలో ద్వితీయ స్థానం వహించనబడరాన్‌ను విజయవాడ ఆంధ్ర లయోలాకాలేజి విద్యార్థి సి. జి. కె. భూపతి 3-6, 7-5, 6-4 గేములతో ఓడించి టెన్నిస్‌వర్గాలలో సంచలనం కలిగించారు. నిన్న మ్యాచి 90 నిమిషాలసేపు సాగింది. అయితే సాయంకాలం శ్రీ సెర్బిలికజెవ్ భూపతిపై 6-0, 6-0 మ్యాచీలతో విజయముందారు.

పశ్చిమ మండలం ఎమ్. సి. సి పోటీ
అహమ్మదాబాద్‌లో

అహమ్మదాబాద్, జనవరి 17: నేటిఉదయ మిక్కడ ఎమ్. సి. సి లో ప్రారంభమైన క్రికెట్ పోటీలో పశ్చిమ మండలం, మధ్యాహ్న భోజన విరామ సమయానికి నాలుగు వికెట్లకు 73 పరుగులు గావించింది.

3 రోజులపాటు ఈమ్యాచి జరుగుతుంది.

అల్లాబాద్‌కు టెన్నిస్ టైటిల్

అల్లాబాద్, జనవరి 16: నేడిక్కడ అఖిల భారత అంతర్విశ్వ విద్యాలయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఫైనలులో అల్లాబాద్ పూనాను 4-1 మ్యాచీలలో ఓడించింది.

పత్రాలు, ఫైళ్లు హాజరుపర్చాలి
పంజాబ్ ముఖ్యమంత్రికి దాస్ సంఘం ఆదేశం

న్యూఢిల్లీ, జన 12: 102 అఫిడవిట్‌లో పేర్కొనబడిన అన్నిడాక్యుమెంట్లను, ఫైళ్లను ఈ నెల 14 వ తేదీనుండి విజ్ఞాపనదారుల తనిఖీకి హాజరు పెట్టవలసిందిగా పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌ను శ్రీ దాస్ ఆదేశించారు. స్వంత వాతావున్నకాలు ఏవైనావుంటే నాటినిరూపాజరుపెట్టవలసిందిగా శ్రీ దాస్ శ్రీ కైరాన్‌ను కోరారు. ఈ ఫైళ్లు, డాక్యుమెంట్లు తనిఖీ ఈ నెల 31 వ తేదీనో లేక అంతకుముందుగానో ముగుస్తుంది. నిజానిజాదారులు లేదా వారి వకీళ్లు, లేక వారి ప్రెసిడ్యుయిషన్ మాత్రమే ఈ ఫైళ్లను పర్యవేక్షణను ఢిల్లీలోని దాస్ కమీషన్ కార్యాలయంలో తనిఖీ చేయవలసి వుంటుంది.

పంజాబ్ ప్రభుత్వానికి, లేక ఏ ఇతరశాఖల కైనా చెందినవి అన్నిటికీ, 102 కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొనబడిన అన్ని డాక్యుమెంట్లను, ఫైళ్లను హాజరుపరుచవలసిందిగా కూడా శ్రీ దాస్ శ్రీ కైరాన్‌ను ఆదేశించారు. ఏవైనా తనిఖీ చేయకూడనివి, అరోపణాంశానికు సంబంధములేని భాగాలు, ఫైళ్లువగైరాలలోవుంటే ఆ భాగాలను 'సీల్'చేసి సమర్పించాలనీ, ఆ భాగాలు ఆరోపణివని ఆయాశాఖల కార్యదర్శి లేదా బాధ్యతగల అధికారులు ధ్రువీకరణ చేయవలసి వుంటుందనీ, తద్వారా ఆ భాగాల తనిఖీకి ఆక్షేపణను తెలుపుకోవాలనీ శ్రీ దాస్ తెలియజేశారు.

ఎగుమతి పరపతి హామీ సంస్థ
ప్రమాదాల భీమా కార్పొరేషన్ స్థానే కొత్తగా ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 15: ఎగుమతి ప్రమాదాల భీమా కార్పొరేషన్‌ను ఎగుమతులకు పరపతి, హామీల నిచ్చే కార్పొరేషన్‌గా పునర్వ్యవస్థీకరించినట్లు, అంతర్జాతీయ వ్యాపార శాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిక్కడ ప్రకటన చేశారు.

ఈ కొత్త సంస్థ నేడుమనదే పని ఆరంభించిందనీ, ఎగుమతి పెట్టుబడి రంగంలో ఇప్పుడున్న సంస్థల కార్యకలాపాలను పటిష్ఠం చేసి తోడ్పడటానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

ఎగుమతి వ్యాపారాన్ని పెంపొందించటానికి దేశంలో లభిస్తున్న పరపతి సదుపాయాలను పరిశీలించిన మా త్రానీ సంఘం సిఫార్సులమేర కు సరించి ఈ కొత్త సంస్థ ఏర్పాటు చేయబడ్డదని శ్రీ షా చెప్పారు. బ్రిటన్‌లోని ఎగుమతి పరపతి హామీ శాఖ పద్ధతిలో పని చేసే ఈ సంస్థ దేశంయొక్క ఎగుమతులను వృద్ధి పరచటానికి తోడ్పడుతుంది.

ఎగుమతి పరపతి సదుపాయాలు కల్పించటంలో ఈ కొత్త సంస్థ బ్యాంకులతో పోటీ చేయకుండా, వాటితో సహకరించి పని చేస్తుందని మంత్రి తెలిపారు.

మద్రాసు వార్తలు

మద్రాస్ శాసనసభ

మద్రాసు జనవరి 16: శాసనసభ 17 వ తేదీనుండి 4 రోజులు గవర్నరు ప్రసంగమును చర్చిస్తారు. ప్రస్తుత సమావేశము జనవరి 24 వరకు జరుగనున్నది. సభ రేపుమధ్యాహ్నం 2-30 లకు, ఆ తరువాత ఉదయం 8-30ల నుండి సమావేశ మవుతారు. అనుబంధ చట్టులపై చర్చ జనవరి 22 న జరుగుతుంది. 23 వ తేది కార్యక్రమమును, 24 వ తేది కార్ బిల్లులను చర్చిస్తారు.

సింహం కసి

మద్రాస్, జనవరి 16: నిన్న జంతుప్రదర్శన శాలలో లోనులోవున్న సింహం చాకలి పేటకు చెందిన ఒక యువకుని చేయికరచింది. ఇప్పుడు ఆ యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రదర్శనశాలలో తాత్కాలికముగా తోటమాలిగా పనిచేసే ఏలుమలై (25) ప్రేక్షకులను ఆనందపరచేందుకుగాను సింహాన్ని పీడించేవాడని, కసి కొద్దీ చేయిపెట్టాలని కరచింది.

ఆంధ్ర బాలానంద సంఘం వేడుకలు

మద్రాసు, జనవరి 16: ఆంధ్ర బాలానందసంఘం పక్షులు నెం 1. రామస్వామివీధి త్యాగరాయనగరంలో సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. ముగ్గులపోటీలో 25 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఇద్దరు బాలురు 7 గురు బాలికలకు బహుమతులు ఇచ్చారు. శ్రీమతి ప్రభావతిదేవి, శ్రీమతి సుశీల జడ్జీలుగా వ్యవహరించారు. తరువాత శ్రీమతి పి. సంపూర్ణమ్మ బ్రహ్మయ్య చిట్టిపాపలకు బోగి పళ్లుపోసి బాలలను ఆశీర్వదించారు.

మద్రాస్ కిరాణావర్తకుల సంఘం

మద్రాస్, జనవరి 15: ఇటీవల జరిగిన సర్వ సభ్య సమావేశములో 1963—64 సంవత్సరానికి ఈ క్రిందివారు మద్రాస్ కిరాణా వర్తకుల సంఘం కార్య నిర్వాహకులుగా ఎన్నికైనారు.

అధ్యక్షులు శ్రీ ఘేవార్‌చంద్. ఉపాధ్యక్షులు: శ్రీ హరిగోపాల్ అగర్వాల్, శ్రీరాం దాస్, గౌరవ కార్యదర్శి: శ్రీ భేరూలాల్ ఖీచా, సంయుక్త కార్యదర్శి: శ్రీ నగంతిలాల్ ఎ. జైన్, గౌరవ కోశాధికారి: శ్రీ ఖైంచంద్, వి. షా, సభ్యులు: శ్రీయుతులు: పి. జైన్, జె. దేవిచంద్‌జైన్, సకల్ చంద్ ఎ. పాల్వాల్, జె. మోతీలాల్‌జైన్ వి. టి. వి. చంద్రశేఖరన్, బ్రిజమోహన్ మొహంతా, జె. చంపాలాల్ జైన్, హజారి మల్, వి. షా, సర్దార్‌మల్, పి. మెహతా, పాపట్‌లాల్ జి. షా.

శ్రీ కామరాజు

మద్రాస్, జనవరి 16: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజు జనవరి 20 వ తేదీన ఢిల్లీ వెడతారు.

కొచ్చిన్ చమురు శుద్ధి కర్మాగారం

న్యూఢిల్లీ, జనవరి 15: కొచ్చిన్‌వద్ద నెలకొల్పబడుతున్న చమురు శుద్ధి కర్మాగారం1965 లో పూర్తి అవుతుందని 'కొచ్చిన్ రిఫైనరీస్' కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జాన్ దత్తియు, లాయ్ నీ దిక్కడ వెల్లడించారు. ఈ కర్మాగారం ఏడాదికి 25 లక్షల టన్నుల చమురును శుద్ధి చేయగలదని భావించబడుతున్నది.

ఈ కంపెనీ 1963 ఏప్రిల్‌లో ఏర్పాటైంది. కొచ్చిన్ కర్మాగారం తాలూకు రు. 7 కోట్ల వాటా భాగంలోను భారత ప్రభుత్వం 51 శాతము ఫిలిప్స్ పెట్రోలియమ్ 25 శాతము డంకన్ బ్రదర్స్ 2 శాతము తీసుకుంటారు. మిగతా 22 శాతం ఒక్కొక్కటి రు. 100 విలువగల 154 వేల వాటాలలోను కేరళ ప్రభుత్వానికి 50 వేల వాటాలు కేటాయించబడతాయి. మిగిలిన 104 వేల వాటాలను ప్రజలకు పబ్లిక్ నేస్తారు.

ఈ కర్మాగారం కొచ్చిన్‌వద్ద 570 ఎకరాల స్థలంలో తయారవుతున్నదని శ్రీ తియ్ చెప్పారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 17: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉప్పుగూడ, హైదరాబాదు.

1. వస్త్రబియ్యం	75/84
2. దొడ్డుబియ్యం	55/65
3. ఆక్కుల్బుబియ్యం	56/67
4. నంబరు:19 బియ్యం	55/60
5. గొటి బియ్యం	50/52
6. నెం. 24 బియ్యం	
7. ఎన్. కె. కే. బియ్యం	
8. కనుము బియ్యం	
10. ఢిల్లీబోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	46/50
12. దాపు జొన్నలు	39/42
13. పచ్చ జొన్నలు	38/39
14. పసుపు	140/178
15. కందులు	63/68
16. ఎర్రకందులు	58/61
17. పెసలు	54/62
18. మినుములు	58/64
19. లంకలు	
20. శనగలు	49/50
21. ఉలవలు	27/28
22. బెల్లము	60/70
23. మిర్చి	140/205
24. చింతపండు	45/75
25. ఉలి గడ	20/26
26. గోధుమలు	65/72
29. కుసుమలు	47/50
30. నువ్వులు	105/130
31. ఇలాతి పలుకు చిన్నవి	73/77
32. ఇలాతి వప్పు పెద్ద	98/102
33. ఆముదాలు	60/61.50
34. పత్తి గింజలు	37/40
35. నూనె	17.37
36. పెద్ద కందివప్పు	90/92
37. చిన్న కందివప్పు	85/88
38. పెసరవప్పు	83/85.50
39. శనగ వప్పు	78/81
40. సీస శనగ వప్పు	70/73
41. మినవప్పు	80.81
42. లంక వప్పు	66.00
43. ధనియాలు	75/85
44. ఇలాతికాయ	

వెండిమార్కెట్

హైదరాబాద్, జనవరి 17: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబ్‌బజార్, హైదరాబాదు, పోన్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 251-00
2. వెండి 10 గ్రాములు రు. 2-53

మద్రాస్ మార్కెట్
వెండి ధరలు

మద్రాసు, జనవరి 17:

వెండి కిలోగ్రాం	రు. 256.00
వెండి చిల్లరదర (10 గ్రాములకు	2.60
వేరుశెనగ నూనె	
మద్రాసు గిడ్డంగివద చిల్లరగా (100 కిలోగ్రాములు) కెడి రు	176.00
వేరుశెనగ పిండి (72 కిలోగ్రాముల బస్తా) రు.	28.00
ఆముదం (100 కిలో గ్రాం) తిరువన్నూరు రు.	140
వేరుశెనగ కాయలు	
పులుకరం వంట 80 కిలోగ్రా. బోల్డు సుపీరియర్	
శీతాకాలపు వంట రు.	73-00
కొబ్బరినూనె (16.5 కిలోగ్రాం)	
క్వింటాల్ యం. యస్.	రు. 49.75
ఆలోన్	రు. 48.75
రాజా	రు. 48.75

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్క్, జనవరి 16: మార్చి వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి.

ప్రారంభం ధర	33.65
ముగింపు ధర	34.04

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, జనవరి 19

హైదరాబాద్-ఎ
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తి రంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంగీతశిక్షణ 7-30 అమరవాణి 7-45 ఎస్. వి. పాటన్‌కర్: వయోలిన్ 8-15 దేశభక్తి గీతాలు 8-30 ఎస్. వి. పాటన్‌కర్: వయోలిన్ 8-45 పిల్లలకు పాటలు 9-00 బచ్చోంకేలియే.

మ. 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-40 హిం. వా. 2-00 ప్రాదేశిక సంగీత సంగీత్ 2-10ఉ. వా. 2-20 బాలసంఘం 3-00 తరుణభారతి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రసిద్ధ శాంతం 6-20 నగరవాణి 7-15 మెహఫిల్-ఇ-షేర్: స్త్రీయకవిత (ఉర్దూ) 7-30 నాగార్జున సాగర్ ప్రాజెక్టు రూపకం 7-45 చిత్రసీమ 8-15 ఆంగ్ల ప్రసంగం 8-25 విరామ సంగీతం 8-30 ఎస్. వి. పాటన్‌కర్: వయోలిన్ 8-45 ప్రసంగం (ఉర్దూ) 8-55 ఢిల్లీ వెళి 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 బి వెళి 10-30 అం. వా. 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప
252.1 మీ (1190 కిలోహెర్ట్జ్)
విశాఖపట్నం
322.6 మీటర్లు (930 కిలోహెర్ట్జ్)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వెళి 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వెళి 8-30 వాసా కృష్ణమూర్తి: వీణ.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వెళి 2-10 అరియక్కుడి రామానుజ అయ్యంగార్ 2-20 ఎ వెళి

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వెళి 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వెళి 8-30 భారతీయ గ్రామీణ చిత్రం సంగీత రూపకం 8-55 ఎ వెళి 9-45 సంగీతామృతం 10-30 ఎ వెళి 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 తుభోదయం 6-45 భక్తి రంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంగీతశిక్షణ 7-30 (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 సుబ్రహ్మణ్యం టి. వి. కళ్యాణం 8-15 దేశభక్తి గేయాలు 8-30 సాలెపల్లి.

మ॥ 12-30 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 1-00 (హైదరాబాద్‌నుండి రిలే) 3-00 హైదరాబాద్ వెళి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-20 (గ్రామస్థుల కార్యక్రమము 7-40 రామరావు సుబ్బారావు వీణ 8-30 ఢిల్లీ వెళి 8-40 ఫిల్మ్ సంగీతం 8-55 ఢిల్లీ వెళి 9-45 లలితసంగీతం వి. కళ్యాణి 10-00 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 సంగళగానం 7-00 ఆరుళ్ వాక్కు 7-30 చిత్రగానం 8-15 తిరుచ్చివెళి.

(416.7 మీ.)

మ॥ 12-30 కీర్తనమాల 1-00 హిందూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 దేశభక్తి పాడల్ గల్ 2-25 కర్నాటక రమణి 3-00 బి వెళి.

(416.7 మీటర్లు)

సా॥ 5-30 మైఫిరి శ్రీనివాస్ 6-20 (గ్రామస్థులకు (తమిళం) 7-30 ఆర్. పట్టమ్మాల్: వీణ 8-00 (టివేంద్రం ఆర్. ఎస్. మణి 8-30 ఢిల్లీ వెళి 9-00 మైఫిరి శ్రీనివాస్ 9-30 రూపక (తమిళం) 9-45 సంగీతామృతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3. 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వెళి 7-15 సంగీత మంజరి 7-30 తిరువాడుదురై కె. వెంకటరామన్ 8-15 ఎ వెళి.

(211.3, 41.90 మీ.)

మ॥ 10-45 ఆటపాటలు 11-30 మంగళాశ కార్యక్రమం 12-00 కన్నడ కదంబ కార్యక్రమం 12-30 (తిరువిన నుండి రిలే) 1-00 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 పాపామలర్ పిల్లలకు 3-00 సంక్షిప్తశబ్ద చిత్రం (తమిళం.)

(211.3. 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వెళి 6-20 స్థానిక ప్రకటనలు 6-35 శ్రోతలు కోరిన పాటలు 7-15 వీణావు, క్లారినెట్: 7-30 (తిరువిన్నుండి రిలే) 7-45 ఎ వెళి 8-30 ఆర్. పట్టమ్మాల్. వీణ 8-55 ఢిల్లీ వెళి 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి.

ఉద్రేకాల తగ్గింపుకు పశ్చిమరాజ్య గవేషణ

హ్యూమ్, ఎర్‌హార్డ్‌ల సమ్మతి: నాటో ప్రాముఖ్యంపై గుర్తింపు

లండన్, జనవరి 16: అంతర్జాతీయమైన ఉద్రేకాలను తగ్గించడానికి, ఐరోపా ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య కొత్త ఒప్పందాలను సాధించడానికి పశ్చిమ రాజ్యాలు కృషి చేయడం అవసరమని బ్రిటిష్ ప్రధాని సర్ ఎలెక్ డగ్లస్ హ్యూమ్, పశ్చిమజర్మనీ, ఛాన్సలర్ ప్రొఫెసర్ లడ్విగ్ ఎర్హార్డ్‌లు అంగీకరించారు.

ఈ ఇద్దరు రెండురోజులపాటు మంతనాలు సాగించారు. ఆ అనంతరం సమిష్టి ప్రకటన చేశారు. అందులో వీరు పై విషయాలనుగూర్చే గాక బెర్లిన్ సమస్య, జర్మన్ సమస్యా పరిష్కారాన్నిగూర్చి గూడా ప్రస్తావించారు. ఈరెండు సమస్యల పరిష్కారంకోసం పనిచేయడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

"ఉద్రేకాలకు అసలు కారణం జర్మనీ విభజనే" అన్నారు.

వీరు ఈ ప్రకటనలో ఇంకా ఇట్లా పేర్కొన్నారు. "జర్మనీ సమస్యను, బెర్లిన్ సమస్యను పరిష్కరించుకోడాని అసలైన మార్గం ఒక్కటే వుంది. అది జర్మన్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారాన్ని ఇవ్వడం; ఆ ప్రతిపదికపై అయితేనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయి."

ఐరోపాలో ఐక్యతను సాధించడం తమ లక్ష్యంగా ఈ ఇద్దరు ఈ ప్రకటనలో విశదం చేశారు. సమిష్టి వివిధికి, బ్రిటన్‌కు పశ్చిమ ఐరోపా యూనియన్‌లో సన్నిహిత సంబంధం వుండటం అవసరమని గూడా వీరు ఇందులో ఉద్ఘాటించారు.

పశ్చిమరాజ్య రక్షణకు అట్లాంటిక్ మండలం చాలా ముఖ్యమని ఈ ఇద్దరూ అంగీకరించారు.

వీరి ఈ ప్రకటనలో ప్రెస్ సమస్య, మలేషియా వ్యవహారంగూడా ప్రసక్తం అయినాయి.

ఆ తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ ఐరోపా రాజకీయాలకు ఫ్రాంకో-జర్మన్ సయోధ్య దాదాపు ప్రధానమైనదని విడమరచి పేర్కొన్నారు. సమిష్టి వివిధిలో బ్రిటన్ ప్రవేశించడం ద్వారా, ఈ సయోధ్య యథార్థమైన అట్లాంటిక్ సయోధ్యగా పరిణమించగలదన్న ఆశను ఆయన అభివ్యక్తం చేశారు.

ఐరోపాలో రాజకీయమైన ఐకమత్యాన్ని సాధించాలంటే మొదటిమంటీగూడా బ్రిటన్‌ను అందుకు వీలుగా కట్టుకురావలసివుంది అన్నారు.

తూర్పు ఐరోపా రాజ్యాలతో జర్మనీ సాగిస్తున్న వర్తకాన్నిగూర్చి ప్రస్తావిస్తూ, అది పెద్ద గొప్పగా ఏమీలేదని, రష్యాకు దీర్ఘకాల పరపతులు ఇవ్వడం పశ్చిమ జర్మనీకి సమ్మతం కాదని, అయితే బ్రిటన్ ఈ విషయంలో తమలో ఏకీభవించడంలేదని డా. ఎర్‌హార్డ్ అన్నారు.

రాష్ట్రపతితో న్యూమాన్ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 16: చెకోస్లోవేకియా న్యాయమంత్రి డా. ఆలోయిస్ న్యూమాన్ నేడు రాష్ట్రపతిని కలుసుకొని ఆయనతో 20 నిమిషాలసేపు మాట్లాడారు. ఈ సందర్భంలో ఉభయదేశాలమధ్య సంబంధాలనుగూర్చి వీరు మాట్లాడినట్లు తెలుస్తున్నది.



వ్యవసాయోత్పత్తి పథకాల అమలుకు సంబంధించిన సమస్యలను చర్చించే నిమిత్తం, ఈ 14 న న్యూఢిల్లీలో ప్రప్రథమంగా ఏర్పాటైన ఉత్తర ప్రాంతీయ మహానగరాల కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ అధ్యక్షత వహించారు. ఆయనకు కుడివైపున కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ రాంసుభాగ్‌సింగ్, ప్రణాళికా సంఘం సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్, సర్దార్ తర్లోక్‌సింగ్, సమాజాభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ఆసీనులై వున్నారు.

మధిర పంచాయతీ సమితి అధ్యక్షుడు

ఏకగ్రీవంగా వీరాంజనేయశాస్త్రి ఎన్నిక

మధిర, జనవరి 16: మధిర పంచాయతి సమితి అధ్యక్షులుగా శ్రీ ఏ. వీరాంజనేయ శాస్త్రి ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు.

ఈ ఎన్నికలను ఆర్. డి. ఓ. శ్రీ రాజారెడ్డి నిర్వహించారు.

శ్రీ శాస్త్రిపేరును శ్రీ దుగ్గనేని వెంకయ్య ప్రతిపాదించారు. శ్రీ ఏ. రామారావు బలపరచారు.

శ్రీ డి. వెంకయ్య రాజీనామావల్ల ఈ ఖాళీ ఏర్పడింది.

కలకత్తాలో త్వరలోనే కర్ఫ్యూ తొలగింపు

ముఖ్యమంత్రి సేన్ ఆశాభావం: బాధితుల పునరావాసానికి ప్రత్యేక ఆర్డినెన్సు

కలకత్తా, జనవరి 17: గడబిడలు, అలజడి, దౌర్జన్యం, లేదా గృహదహనం వల్ల నష్టపడినవారికి శీఘ్రమే పునరావాసం కల్పించటానికి గాను పశ్చిమ బెంగాల్ గవర్నరు కుమారి పద్మజా నాయుడు రాత్రి ఒక ఆర్డినెన్సు జారీచేశారు.

ఈ నగరంలోనూ, జిల్లాలలోనూ కూడా అంతా ప్రశాంతంగా వున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందువల్ల ఇక్కడ ఇంకా కర్ఫ్యూ కింద వుంటున్న ప్రాంతాలలో నేటి నుంచీ కర్ఫ్యూకాలాన్ని మరొకగంట తగ్గిస్తున్నారు. అంటే ఇంతవరకూ సాయంత్రం 5 గంటలనుంచీ ఉదయం 7 గంటలవరకూ కర్ఫ్యూ వుంటున్న ప్రాంతాలలో ఇక అది ఉదయం 6 గంటలవరకే వుంటుంది.

నగరమేయరు ఆధ్వర్యాన ఏర్పడిన కేంద్ర శాంతి సంఘం కల్లోలాలకు గురి అయిన ప్రాంతాలగుండా ఒక 'శాంతి యాత్ర'ను ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ప్రభృతుల నాయకత్వాన సాగిన ఈ యాత్ర, అనుకొన్నదానికంటే ఎక్కువమంది జనం చేరినందున, సాంతం జరగటానికి వీలులేక పోయింది.

ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ రాత్రి ఆకాశవాణి కలకత్తా కేంద్రంనుంచి ప్రసంగిస్తూ కర్ఫ్యూ నిర్బంధాలనుపూర్తిగా రద్దు చేయటం త్వరలోనే సాధ్యం కావచ్చునన్నారు. నగరంలో సాధారణ స్థితిగతులు సాధ్యమయినంత స్వల్పకాలంలో ఏర్పడేందుకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు.

నభోదూరదర్శనం ఇమాన్‌సిపేషన్, రాష్ట్రమంతటా చాలావరకూ శాంతి తిరిగి నెలకొల్పగలిగినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలెత్తారు. ఎట్టి పరిస్థితులలోనూ శాంతికి భంగం కలగనివ్వరాదని ముస్లిములకు అయన విజ్ఞప్తి చేశారు.

ఆర్డినెన్సు వివరాలు

గవర్నరు జారీచేసిన ఆర్డినెన్సు 'పశ్చిమ బెంగాల్ క్రిమినల్‌లా (నవరణ) ఆర్డినెన్సు 1964 అని వ్యవహరించబడుతుంది. అది వెన్వెంటనే అమలులోకివచ్చి, పశ్చిమబెంగాల్ అంతటికీ వర్తిస్తుంది. ఈ ఆర్డినెన్సుక్రింద, గడబిడలు, అలజడి, దౌర్జన్యం, లేదా గృహదహనం మూలంగా ఒక వ్యక్తి ఖాళీచేయవలసి వచ్చిన, లేదా ఖాళీచేసిన ఏ ఇంటిని, పాక్‌ను, కట్టడాన్ని లేదా స్థలాన్నిగానీ ఏ విధంగానైనా సరే ఆక్రమించుకొన్న, లేదా అధీనంచేసుకొన్న ఏ వ్యక్తినైనాసరే వెళ్లగొట్టే అధికారం మేజిస్ట్రేటులకూ, లేదా రాష్ట్ర ప్రభుత్వం అందుకు ప్రత్యేకం నియమించే ఉద్యోగులకూ ఉంటుంది. ఆగు తర్వాత తర్వాత ఎవరికి చెందినదానిని వారికి స్వాధీనంచేసే అధికారం కూడా వారికి వుంటుంది.

వెళ్లగొట్టటంపై అది జరిగిన 30 రోజులలోగా అప్పీలు చేసుకొనే అవకాశం కూడా వుంది. ఈ అప్పీళ్లను కలకత్తాలో స్మాల్ కాజ్ కోర్టు ప్రధానన్యాయమూర్తీ, జిల్లాలలో జిల్లా న్యాయాధికారులూ చేసుకోవాలి.

శాంతియాత్ర వైనం

శాంతియాత్ర ఎస్ప్లనేడ్ మైదానంలోని ఆక్టర్లోనీస్మారక విగ్రహంవద్దనుంచి మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత ప్రారంభమైంది. మేయరు శ్రీ చిత్తరంజన్ దుటర్జీ, కేంద్ర మంత్రి హుమాయున్ కబీర్, భారత్, ఫ్రెంచి సైన్యం, బర్మా, శ్రీలంకల మెట్రోపాలిటన్ (కాయిస్థ వసుతాధిపతి) డాక్టర్ లాన్సేనడి మెల్, వివిధ మంత్రులు ముఖ్యమంత్రిలోబాటు ముందు నడిచారు. వివిధ రాజకీయపక్షాల సంస్థల నాయకులు, ప్రతినిధులు, వివిధ మతవర్గాలవారు, విద్యార్థులు, సర్వోదయ కార్యకర్తలు ఫిలిం తారలు, రచయితలు, ఉద్యోగులు పాల్గొన్నారు. సుమారు ఒకమైలుమేర వ్యాపించివున్న ఈ యాత్రికులు 144వ సెక్షన్ అమలులో వున్నతాలోగా ప్రాంతంలో ప్రవేశించేరికి అక్కడ కావలివున్న సైనికులు లాంచనంగా అటకాయించారు. వలసిన అనుమతి మంజూరు అయినతర్వాత యాత్ర కొనసాగింది. కాని వెళ్లేటి విధివద్దకు వెళ్లేసరికి, జనబాహుళ్యం వల్ల యాత్ర నిర్దేశించుకొన్న మార్గాన సాగటం అసాధ్యం అనిపించింది. అందుచేత కేంద్ర శాంతిసంఘంవారు ఒక్కడినుంచి దగ్గర దారిలో తిరిగి మైదానానికి వెళ్ళటానికి నిశ్చయించారు.

మైదానానికి చేరినతర్వాత ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి కొంచెంసేపు ప్రసంగించారు. తూర్పు పాకిస్తాన్ చర్యలవల్ల ఇక్కడిప్రజలు రెచ్చిపోరాదనీ, శాంతిభద్రతలను కాపాడాలనీ ముఖ్యమంత్రి అన్నారు. నేతాజీ సుభాషచంద్రబోస్ జన్మదినమైన 23వ తేదీని మళ్ళీ మరొక శాంతియాత్ర జరుగుతుందని శ్రీ కబీర్ అన్నారు.

భారతదేశంలో అశాంతిని రేకెత్తించటం ద్వారా చైనాకు 'సహాయపడటమే' పాకిస్తాన్ ఉద్దేశమనీ, కనుక ఈ దేశంలోని హిందువులూ ముస్లిములూకూడా పాకిస్తాన్ వన్నాగం ఫలించకుండా, ఐకమత్యం, శాంతి సామరస్యాలతో మెలగాలనీ బీహార్ ఆరోగ్యమంత్రి శ్రీ అబ్దుల్ కయ్యూమ్ అన్సారీ మరి 11 మంది ముస్లిం ప్రముఖులూ నిన్ననొక సంయుక్త ప్రకటన చేశారు.

దేశం ఇంకా అవాంతర పరిస్థితిలోనే వున్నదనీ, శూరులైన మన సైనికులు అపోరాత్రాలు, అప్రమత్తులై సరిహద్దుల్ని సంరక్షిస్తున్నారని మనం మరువరాదు. దేశంలో ఐకమత్యం ఆవశ్యకత ఇప్పు డున్నంతగా ఇంకెన్నడూ లేదు. ఆంతరంగిక కలతలు, కలహాలు, కల్లోలాలవల్ల పొంచివున్న శత్రువును ప్రతిఘటించే పటిమ సన్నగిల్లటమే సంభవిస్తుంది. కనుక పరిస్థితి ఎంత ప్రమాదభరితమైనదో గ్రహించి, అవేశోద్రేకాలకు లోనుకాకుండా వుండవలసిందని దేశస్థులందరికీ మా విజ్ఞప్తి. హిందువులు, ప్రక్కనున్న పాకిస్తాన్‌లో జరుగుతున్నది చూసి రెచ్చిపోరాదు. ముస్లిములు భీతావహం చెందరాదు. మత సామరస్యం, శాంతి కాపాడేందుకు ఉభయులూ కృషి చేయాలి. అని వారా ప్రకటనలో పేర్కొన్నారు.

మైసూరు గవర్నర్‌గా విజయలక్ష్మిపండిట్?

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జనవరి 17: శ్రీ జయచామరాజవడయర్‌స్థానే మైసూరు గవర్నర్‌గా పోవలసిందిగా మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మిపండిట్‌ను కోరుతున్నారనీ, శ్రీ జయచామరాజ వడయర్‌ను త్వరలో మద్రాసు గవర్నరుగా పంపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

కొన్ని కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తము శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఈ వారాంతంలో బెంగుళూరుకు వస్తున్నారు.

మూడు నెలల్లో అవినీతి నిర్మూలన: నందా వెల్లడి

సహకారానికి పారిశ్రామికవేత్తల సంసిద్ధత

న్యూఢిల్లీ, జనవరి 16: కంపెనీలలో అవినీతి మూలకారణాలు గురించి సాకల్యంగా పరిశీలించి, అక్రమ పద్ధతుల తొలగింపునకు సూచనలు చెయ్యగలమని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, వర్తక ప్రముఖులు దేశీయాంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందాకు నేడు హామీ యిచ్చారు.

అవినీతి నిర్మూలనకృషి సందర్భంగా దేశీయాంగమంత్రి ఏర్పాటుచేసిన సమావేశంలో వారా హామీయిచ్చారు.

బొంబాయిలో త్వరలో భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమావేశం జరుగనున్నది. వ్యక్తిస్వామికరంగంలో అవినీతి నిర్మూలనకు దేశీయాంగమంత్రితో సహకరించేందుకు ఒక పథకాన్ని బొంబాయిసభలో రూపొందించగలమని వారు హామీయిచ్చారు.

శ్రీ నందాకు, వీరికీ రెండుగంటల సేపు సమాలోచనలు జరిగినవి. మరి మూడునెలల్లో అవినీతి నిర్మూలనకు ఐకమత్యంతో ఏర్పాట్లు జరగాలని, ఈలోగా ప్రతిఒక్కరూ తమ తమ ఇళ్లను చక్కదిద్దుకోవాలని శ్రీ నందా చెప్పారు. ఈ గడువు తీరినమీదట ఎవరిపట్ల ఏటువంటి దాక్షిణ్యం చూపబోమని అంచం పుచ్చుకున్నవారితో సమానంగా ఇచ్చినవారిని కూడా దండించగలమని ఆయన విడమరచారు.

కంట్రోలు వస్తువుల పంపిణీ విధానాన్ని తరచు పునఃపరిశీలన చేస్తూవుండాలని పారిశ్రామికవేత్తలు చేసిన సూచనతో శ్రీ నందా ఏకీభవించారు.

అపురూపవస్తువుల పంపిణీ బాధ్యతను నిజాయితీగల నిర్వహణం స్వీకరించాలని, మధ్యదళారుల ప్రమేయం వుండరాదని చెయ్యబడిన ప్రతిపాదనను తిరిగి పరిశీలించేందుకుకూడా నిర్ణయించారు.

వివిధశాఖలు స్వయంగా తన విధులను నిర్వహించేందుకు కార్యనిర్వహణ పద్ధతులను సక్రమపరచి విశేషాధికారాలను అధికారులు విచక్షణ రహితంగా అమలు పరచేందుకు వీలు పరచు నివారించేందుకు అవసరాలు యోగ్యతలు బట్టి పనులు జరిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి జరగగలదని శ్రీ నందా విశదం చేశారు.

దేశ ఆర్థికాభ్యుదయానికి వ్యక్తిస్వామిక రంగంలోనివారు తమకుగల బాధ్యతలను పెర్పర్చింపక తప్పదన్నారు' అందుకు తగువసతులు కల్పించబడగల వన్నారు.

పరిపాలనా యంత్రాంగమే సరిగా లేకపోతే ఆర్థికాభ్యుదయం కృషి కుంటు పడగలదన్నారు.

పరిపాలనా పద్ధతులను సంస్కరించడం ద్వారా అవినీతి నిర్మూలన జరగగలదన్నారు.

రాష్ట్రప్రభుత్వాలలోకూడా అవినీతి నిర్మూలన యంత్రాంగాలు ఏర్పాటు చెయ్యబడగలవన్నారు' ప్రజల యిచ్ఛలను తెలుసుకొనేందుకు కూడా యత్నం జరగగలదని హామీయిచ్చారు'

అవినీతి వివరణామాలను ప్రజలుగుర్తించినట్లయితే సంఘ వ్యతిరేకవర్యలను వారే ఎదిరించ గలుగుతారన్నారు.

కలకత్తాలో 'నిఘాసంఘాలు" అంచగొండి తనాన్ని అడుపులో పెట్టగలిగినవన్నారు'

పారిశ్రామికవేత్తలు, వర్తక ప్రముఖులు ప్రభుత్వకృషిలో సహాయపడగలమని హామీయిచ్చారు'

కల్లోల బాధితులకు అమెరికా సహాయం

నందాతో బాల్స్ చర్చలు: పత్రికలలో దుష్ప్రచారంపై పాక్‌కు భారత్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 16: పశ్చిమ బెంగాల్‌లో కొట్లాటలవల్ల నష్టపడినవారికిసహాయంగురించి అమెరికారాయబారి శ్రీ చెస్టర్ బాల్స్ నేడు దేశీయాంగమంత్రి శ్రీ నందాతో చర్చించారు. ఆహార ధాన్యాల తదితర అవసర వస్తువుల సరఫరాకు తమ ప్రభుత్వ సంసిద్ధతను వెల్లడించారు.

ఆహారం కొరత లేకపోయినా, పంపిణీలో కొద్దిగా వున్నదని శ్రీ నందా శ్రీ బాల్స్‌కు తెలియబేశారు' శ్రీ బాల్స్ పా. 22 వేల పంపిడి సప్లయి చేస్తామని హామీనిచ్చారు:

ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేటి రాత్రి విలేఖరులతో మాట్లాడుతూ పా. 20 వేల పంపిడిని 50 వేల దుప్పట్లను, వంపడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని నిన్న శ్రీ నందాతో టెలిఫోనులో సంభాషించామని చెప్పారు. నిర్వాసితులు చాలామంది తమ ఇండ్లకు తిరిగిపోయారని, సి. ఐ. టి. పెవెమెంట్సులో 6 వేల కుటుంబాలకు వసతి కలిగించడానికి సి. ఐ. టి. అధ్యక్షులు శ్రీ కె. సేన్ అంగీకరించారని తెలిపారు. ఇదివరకే 100 కుటుంబాలకు వసతి కల్పించడానికి పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కె. ఎన్. దానుగున్న అంగీకరించారని చెప్పారు' పరిస్థితి చక్కబడినందున ఇకనుంచి కర్ఫ్యూ సాయంత్రం 5 నుంచి మరునాడు ఉదయం 6 వరకు మాత్రమే వుంటుందని సూచించారు' నిర్వాసితులకు పునరావాసం అనేది పరిపాలనా సమస్య కంటె సాంఘిక సమస్యగానే ఎక్కువగా కనుపిస్తున్నదన్నారు.

బొంబాయి ప్రభుత్వం 5 వేల జమకానాలు, 5 వేల చీరెలు, 5 వేల ధోవతులు వారం రోజులలోగా పంపబడగలదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ప్రకటించారు' బొంబాయి మేయరుచుంత్రుల గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ నాయక్ 700 బంగీల పంపిడి దక్షిణలు ఇంకా ఇరవైరోజులు కావాలని శ్రీ పి. సి. సేన్ తమను టెలిఫోనులో కోరారని చెప్పారు. కామన్వెల్తుశాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా నేడు పాక్ హైకమీషనరు శ్రీ అల్వాద్ హుస్సేన్‌ను విదేశాంగశాఖ కార్యాలయానికి పిలిపించి కలకత్తా పరిస్థితిపై పశ్చిమ పాకిస్తాన్ పత్రికలు రెచ్చగొట్టే ధోరణిలో ప్రచురించిన వార్తలను అయిష్టతనుతెలిపారు' ఈ లక్ష యిన్నవ్రవాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం అదుపులో వుంచవలసిన ఆవశ్యకతను వివరించారు.

కొన్ని ఉర్దూపత్రికల శీర్షికలు ఇలా వున్నాయి.

కలకత్తా ముస్లింలపై బాంబుల ప్రయోగం...పేటలో మూకదుమ్మడి చిత్రహింస కొనసాగింపు...ముస్లింలను నరికివేయడానికి భారతీయసైన్యంచే గూండాలకు ఆయుధాల సప్లయి...పేలాని ముస్లిముల హత్య... రాష్ట్రంలో ఇతరచోట్లకూడా ముస్లింలహత్య ప్రారంభం...లక్షమంది ముస్లింలు తూర్పు పాకిస్తాన్‌కు పలాయనం...

ఇట్టివార్తలు ఉద్దేశపూర్వకంగా చేసిన దుష్ప్రచారమని శ్రీ ఝా వ్యవస్థంచేశారు. ఉభయులు తూర్పుపాకిస్తాన్, కలకత్తాల పరిస్థితిని చర్చించిన్నట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఖుర్షా సందర్శనకై భారత డిప్యూటీ హైకమీషనరు వెలిబుచ్చిన కోర్కె ఇంకా పాకిస్తాన్ ప్రభుత్వ పరిశీలనలోనే వున్నదని చెప్పారు. కలకత్తా వెళ్లడానికి పాకిస్తాన్ హైకమీషనరుకు అనుమతిలిచ్చే విషయం ఇక్కడకూడా ఆలోచనలోనే వున్నదన్నారు.

కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ షంసుద్దీన్ నేడు బారా ముల్లావద్ద బహిరంగసభలో మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ కల్లోల బాధితులకు సహాయంగా తమ ప్రభుత్వం రు. 50 వేలు ఇవ్వగలదని వెల్లడించారు. తూర్పు పాకిస్తాన్ మత కలహాల ఫలితంగానే పశ్చిమ బెంగాల్‌లో ఈ అల్లర్లు జరిగియున్నాయని. పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య సూత్రాలు పాటించబడినందుకే ఎక్కడ కలహాలు సంభవించాయో, అటి రాజకీయ అశాంతిని సూచిస్తున్నదని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృఢంగానూ, తెలివిగానూ వ్యవహరించినందున ఇవట పరిస్థితి చక్కబడిందని, భారత్ మత సఖ్యతను కోరుతోందనడానికి ఇదే నిదర్శన మని అన్నారు.

భారత్‌లో మత కలహాలవల్ల నిరసిస్తూ బాంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ విద్యార్థులు భారత రాయబార కార్యాలయం ఎదుట చేయదలచిన పూరేగింపుకు ఢాకా పోలీసులు అభ్యంతరం తెలిపారు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.

శబరిమలై త్రొక్కిడిలో ఇద్దరు యాత్రికుల మృతి

శబరిమలై, జనవరి 16: కేరళలో శబరిమలై మీదవున్న అయ్యప్ప దేవాలయానికి వచ్చిన యాత్రికులు ఇద్దరు జనం త్రొక్కిడిలో మరణించారు.

దేవాలయాన్ని చేరడానికి 18 మెట్లు ఎక్కాలి. ఇందులో క్రింది మెట్టువద్ద త్రొక్కిడిలో వీరు మరణించినట్లు అయ్యప్ప సేవాసంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

శ్రీ విజయగోపాల యాత్రాస్పెషల్, ఇంజరం వారి
సంపూర్ణ దక్షిణదేశ యాత్ర
25-1-1964 తేది రాజమండ్రి నుంచి ఉ॥ 10-30 గం॥ బయలుదేరును. 36 క్షేత్రములు 40 రోజులు. 3-వ తరగతి రైలు టిక్కెట్టు రెండువూటలు భోజనంతోసహా రు. 200 లు. డబుల్ సీటు రు. 280 లు. మహాశివరాత్రికి రామేశ్వరంలో వుండెదము. రాదలచుకొన్నవారు అడ్వాన్సు రు. 30/- పంపించి మీ సీటురిజర్వు చేసుకోవలెను.
ఉత్తరదేశ యాత్ర-గంగా పుష్కరమునకు కాశీలోను 5-3-64 తేదీ రాజమండ్రినుండి మ॥ 2 గంటలకు బయలుదేరును. 22 క్షేత్రములు 34 రోజులు 2 పూటలు భోజనంతో 3-వ తరగతి టిక్కెట్టు 1-కి రు. 190 లు. డబుల్‌సీటు 1-కి రు. 280 లు. సీట్లు కావలసినవారు టిక్కెట్టుకు రు. 30 అడ్వాన్సుపంపించి సీట్లు రిజర్వు చేసుకోవలెను.
వివరములకు: అర్చకులు: పాలంకి నరసింహశాస్త్రి, ఇంజరం, కాకినాడ తాలూకా.

హెచ్ ఎంటి వాచీలు
జనత (పురుషులకు స్టెయిన్‌లెస్‌స్టీల్)
సిటిజన్ (పురుషులకు గోల్డ్ ప్లేటెడ్)
సుజాత (స్త్రీలకు గోల్డ్ ప్లేటెడ్)
లభించు స్థలము:
హెచ్ ఎం టి షోరూం, 158, మౌంట్‌రోడ్, మద్రాసు-2.
హెచ్ ఎం టి చేలూర్ బిల్డింగ్, మహాత్మాగాంధి రోడ్, ఎర్నాకులం.
మరియు ఫ్యాక్టరీనుండి పోస్టుద్వారా కూడా పొందవచ్చును:
హెచ్ ఎంటి వాచ్ ఫ్యాక్టరీ,
జలహల్లి పోస్టు,
బెంగుళూరు - 13.

గృహిణికి ఆనందం
కావలసినంత తీరిక
గృహంచూస్తే దర్జా, కంటికింపైన సొంపు. తర్జను చూడుకుని గర్విస్తుంది...
తన పట్లు కూడాను డెట్‌తో ఆమె ఉతికిన బట్టల సందర్భంలో కూడా గర్వమే.
డెట్ బట్టలను ఉతుకుటయే గాక...అది వాటిని మెరయు దుండుగుట్లు శుభ్రపరుస్తుంది.
నవనాగరీకంగా వుండండి... సగర్వంగా ఉతుకగలిగించేది డెట్-సింథెటిక్ డిటర్జెంట్!
det
PROUD OF YOUR WASH
Swastik Oil Mills Ltd. Bombay
shilpi som 1 tel.



రకములో విశిష్టమైనది...
ఖర్చు తక్కువతో తిరిగేది...
డిజైనులో అందమై, నిశ్శబ్దంగా తిరుగుతూ గణేష్ డిలైట్ ఫానులు తక్కువ ఖర్చుతో ఎట్టి ఒడుదుడుకులు లేకుండా ఎళ్ళ తరబడి బాగా తిరుగుతాయి. గణేష్ ఫాన్ బ్లేడ్ పతీది నూడా అత్యధికంగా గాలి కలిగించడానికి శాస్త్రసమ్మతమైన కోణంలో తగిలించబడినది.
గణేష్
డిలైట్ ఫాన్స్
గణేష్ ఫ్లోర్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్
84-85 నజాఫ్‌గర్ రోడ్, న్యూఢిల్లీ-15
సేల్స్ డిపోలు:
మద్రాసు: గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, నెం. 2, లంబుచెట్టి వీధి,
విజయవాడ: నమూరంగమ్ చౌక్.
JNT-GF-2424 TE 1

ఏర్ కండిషనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
వారు తమ యొక్క
బ్రాంచి ఆఫీసు
మద్రాసు
35/4, మౌంట్‌రోడ్, మద్రాసు-2
నందు
ప్రారంభించుచున్నామని ప్రకటించ మిక్కిలి సంతసిస్తున్నారు
(టెలిఫోన్ నెం. 81364, పోస్టు బాక్సు నెం. 3750.
టెలిగ్రాఫిక్ అడ్రసు: "THEMOSTAT")
ACCAIRE (ఎక్కైర్) రూమ్ ఏర్‌కండిషనర్లు, PACKAIR (ప్యాక్కైర్) ప్యాకేజిడ్ ఏర్ కండిషనర్లు, ACCOOLER (ఎక్కూలర్) వాటర్‌కూలర్లు, HEENAN (హీనాన్) ఇండస్ట్రియల్ వాటర్‌కూలింగ్ టవర్లు, BUFFALO (బఫెలో) ఇండస్ట్రియల్ పంకాలు. తయారు చేయువారు.
టెయిలర్ ప్రిసెషన్ కంట్రోల్ పనిముట్లకు, యూర్క్ సెంట్రల్ ఏర్ కండిషనింగ్ ప్లాంటులకు, బెక్‌మెన్ ప్రిసెస్ పనిముట్లకు, మరియు జనరల్ అమెరికన్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రిసెస్ ఉపకరణములకు ఏజెంట్లు
ఏర్ కండిషనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
కలకత్తా * బొంబాయి * న్యూఢిల్లీ * మద్రాసు

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్తు సం॥ మాఘ శుద్ధ
చవితి
1964 సం॥ జనవరి 18 శనివారం
శ॥ చవితి రా. 3-24; శతభిషం రా. 10-54; శేష వర్జ్యం 7-30 తు; పర్వ్యం రె. 5-16 ల.
శు॥ పంచమి జనవరి 19 ఆదివారం
ఆ॥ పంచమి రా. 2-36. పూ. భా. రా. 10-47; శేష వర్జ్యం 6-51 తు.



ఆంధ్రపత్రిక
ఒకరు లేదనో యొకరించిన
వరవర శుద్ధిదనుం దన మనంబునగు దా
నొరులకు నవి సేయుటయే
పరమయనుము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)
శ్రీ శోభకృత్తు సం॥ మాఘ శుద్ధ
చవితి
శనివారం

పెనామా కాల్వ

పెనామాకాల్వ ప్రాంతంలో సంక్షోభం కొంత శాంతించింది. కాని నిన్న మొన్నటి పరిణామాలు మాన్తే అమెరికా పెనామాలమధ్య తగాదా ఇంతలో పరిష్కారమయ్యేఆశ కన్పించడంలేదు. ఇది వెంటనే పరిష్కారం గాకపోయినట్లయితే ఇప్పుడు నివురుగప్పిన నిప్పులా ఉన్న పరిస్థితి నుల్లో ఏ క్షణాన్నైనా భగ్గుమనవచ్చు.

పెనామాకాల్వ ప్రాంతంలో క్రితంవారం సంభవించిన దారుణ రక్తపాతానికి (25 మందికి పైగా మరణించారు. 200 మందికిపైగాగాయపడ్డారు.) కలతచెందిన అమెరికా. పెనామాలు రెండూ భద్రతామండలి విజ్ఞప్తిని పాటించి కాల్పులు విరమించాయి; అమెరికా, రాజ్యాలఖండన ఉపసంఘం సిఫార్సు మేరకు దౌత్యసంబంధాలు పునరుద్ధరించుకోడానికి, ఆ తరువాత నెలరోజుల లోపున వివాదాస్పద విషయాలపై సంప్రదింపులు ప్రారంభించడానికి సమ్మతించాయి. ఈ లోగా ఏంజరిగిందో ఏమోకాని, పెనామా ప్రభుత్వం వాషింగ్టన్‌లోని తమ రాయబారి సిబ్బందిని వెనుకకు పిలువనంపింది; పెనామాలోని అమెరికన్ సిబ్బందిని ఉపసంహరించాలని వాషింగ్టన్‌ను కోరింది. పరిష్కారోన్ముఖమైన తగాదా ఇలా ఆకస్మికంగా మళ్లీ మొదటికి వచ్చింది.

పెనామా ప్రభుత్వం ఈ వైఖరిని అవలంబించడానికి, అమెరికా ప్రభుత్వం "అన్ని వివాదాస్పద అంశాలను" సంప్రదింపులో చానిస్వడానికి ముందు ఒప్పుకుని 1903 ఒప్పందం గురించి చర్చించడానికి నిరాకరించడమే కారణమైనట్లు తెలియవచ్చింది. పెనామాకాల్వ ప్రాంతంలో ఇప్పటి అల్లర్లకు ఉభయ దేశాలు దండాలు ఎగురవేసే విషయంలోనిచ్చినతగాదాయే కారణంగాకన్పిస్తున్నా, అది నిమిత్త మాత్రమైన కారణమే. అసలు తగాదా అంతా 1903 ఒప్పందంపై కేంద్రీకృతమైఉంది. 1903 నవంబరులో పెనామా, కొలంబియానుంచి విడిపోయి అమెరికా సహాయంతో రిపబ్లిక్‌గా ఏర్పాటైనప్పుడు అమెరికా, పెనామా ప్రభుత్వాలు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కాల్వను రెండు వైపులా పదేన్నర్లు ప్రాంతం సార్వభౌమత్వం అమెరికా అధీనమైనది. ఇందుకుగా పరిహారంగా కోటి డాలర్లు అమెరికా ఇచ్చింది. అంతేగాక ఏటా 250 వేల డాలర్లు చెల్లించడానికి అంగీకరించి చెల్లిస్తూ వచ్చింది. 1936లో ఆ మొత్తాన్ని 430 వేల డాలర్లకు పెంచారు. ఆ తరువాత 1955 లో కుదుర్చుకున్న ఒప్పందంప్రకారం పెనామా ప్రభుత్వానికి ఏటా చెల్లించే మొత్తాన్ని దాదాపు 20 లక్షల డాలర్లకు పెంచడానికి, పెనామా మండలంలో తమకు అక్కరలేని కొన్ని భవనాలను ఇచ్చి వేయడానికి అమెరికా సమ్మతించింది అనంతరం 1963 జనవరిలో కుదిరిన ఒప్పందాన్ననుసరించి పెనామా కాల్వ ప్రాంతంలో అమెరికా జెండాలతోపాటు పెనామా జెండాలను ఎగుర నివ్వడానికి, పెనామా తపాలాబిళ్ళలు జారీ చేయ నివ్వడానికి అమెరికా ఒప్పుకుంది. ఇలా ఎన్నో సదుపాయాలు రాయితీలు ఇచ్చినట్లు పైకి కన్పిస్తున్నా, పెనామా కాల్వకు, సంబంధించిన 1903 ఒప్పందంలో పెద్ద మార్పేమీ జరగలేదు.

1903 ఒప్పందం పనికిమాలినదని, పూర్తిగా మార్చివేయాలని పెనామా ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా కోరడంలేదు; 30ఏళ్ల నుంచీ దీనినిగురించి ఆందోళన చేస్తూనేఉంది; అడపాదడపా అతి బలవంతమీద జరుగుతున్న మార్పులనుబట్టి, ఈ ఒప్పందం పెనామాకు ఎంత అన్యాయంగా ఉన్నదీ స్పష్టమవుతోంది. ఎప్పుడో 60 ఏళ్ల క్రితం చేసుకున్న ఒప్పందం యథాతథంగా అమలులో ఉండాలని, కాల్వ ప్రాంతంపై శాశ్వతహక్కు తమదేగాబట్టి పెనామా ప్రభుత్వం నోరు మెదపడానికి వీలు లేదని అమెరికా వాదించడంలో అర్థంలేదు. పరిస్థితులను బట్టి తామూ మారకతప్పదు; 1963 ఒప్పందాన్ననుసరించి, కాల్వ ప్రాంతంపై పెనామా సార్వభౌమాధికారాన్ని గుర్తించడంతో అమెరికా ప్రతిపత్తి కౌలుదారు ప్రతిపత్తిగా మారింది. కనుక కౌలుడబ్బును పెంచమని అడిగే అధికారం పెనామా ప్రభుత్వానికి ఉంది. పైగా కాల్వపై ఇప్పుడు 10 కోట్ల డాలర్ల ఆదాయం అమెరికాకు వస్తున్నప్పుడు, పెనామా కోర్కె ప్రకారం ఇప్పుడు చెల్లిస్తున్న 20 లక్షల డాలర్ల మొత్తాన్ని న్యాయమైన స్థాయికి పెంచేందుకు అమెరికాకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదు.

ఈ విషయంలో అమెరికా మొండిపట్టు పడితే వ్యవహారం ముదిరి ప్రచ్ఛన్నయుద్ధంలో ఇది ఒక సమిధగామారి అమెరికా అగ్రరాజ్యపు దర్పాయింపు ధోరణి రచ్చకెక్కవచ్చు. అప్పటికే రష్యా పైనాలు అవకాశంకోసం పొంచి ఉన్నాయి. ఈ కాల్వను జాతీయం చేసే స్తోమతు పెనామాకు లేదనుకున్నా, అంతర్జాతీయం చేయాలన్నవాదం క్రమేణీ బలపడి తీరుతుంది. అప్పుడు అమెరికా ఆ వాదాన్ని ఎదుర్కోవలగడం కష్టమౌతుంది.

సెనెట్‌కు అమెరికన్ గగనవిజేత పోటీ

హ్యూస్టన్ (టెక్సాస్) జనవరి 17: తొలి అమెరికన్ అంతరిక్ష యాత్రికుడు కర్నల్ జాన్‌గ్లెన్, జాతీయ వైమానిక అంతరిక్షపాలక వ్యవస్థనుంచి విన్న రాజీనామా చేశాడు.

ఈ చర్యకు అయన ఎలాంటి కారణం చెప్పలేదు. అయితే తన స్వంతస్థలమైన హోమాయోలో కొలంబస్‌కు పోటీ ఏర్పాటైన సరికొత్తరంగస్థలిలో ప్రజాస్థానంలో సెనెట్‌కు నిలబడనున్నట్లు కర్నల్‌గ్లెన్ ప్రకటించవచ్చునని భావిస్తున్నారు. కర్నల్‌గ్లెన్ వయస్సు 42 సంవత్సరాలు.

అదనపు భూమిశిస్తు:

చట్టంలో లోపాలుంటే సరిదిద్దడానికి సిద్ధమే

ముఖ్యమంత్రి ప్రకటన: అమలాపురం మున్సిపల్ భవనాలకు ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

అమలాపురం, జనవరి 16: అదనపు భూమిశిస్తుచట్టంలో ఇంకా ఏవైనా లోపాలుంటే, వాటిని సరిచేసేందుకు నేను సిద్ధంగావున్నాను, అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి మొన్న సాయంత్రం ఇక్కడ చెప్పారు.

రు. 148105 ల ఖర్చుతో నూతనంగా నిర్మించబడిన పురపాలక సంఘం కార్యాలయ భవనాలకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా నూట్లాడుతూ, ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు:

రైతాంగంమీద పడుతున్న పన్ను భారము ఎంతో రైతుగా నాకు తెలుసు. అయితే బహుజన శ్రేయస్సు దృష్ట్యా వారి భారాన్ని పెంచడం అవసరము.

3 వ ప్రణాళికా కాలంలో రు. 305 కోట్ల ఖర్చుతో కూడిన పనులను అమలు జరిపేందుకు రాష్ట్రానికి రు. 40 కోట్లు అవసరము. కొన్ని లోపాలను సరి చేసేందుకు అదనపు భూమి శిస్తు చట్టానికి సవరణ కూడా ఆమోదింప బేడుదమైనది. ఇంకా ఏవైనా లోపాలుంటే వాటిని కూడా సరిచేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.

ప్రతిపక్షాలవారు సత్యాగ్రహోద్యమం జరుపుతామని బెదిరిస్తున్నారు. సత్యాగ్రహం జరుపడం ప్రతి ఒక్క పౌరునికీ ప్రజాస్వామ్యపు హక్కు. కాని ఈ పరిస్థితులలో సత్యాగ్రహం జరుపడం సమంజసమేనా? పైళ్లలో సంతకాలు చేసి చేసి వేసారిపోయాను. ఈ సంతకాలు చేయడంకంటే బహుశా రామకోటి వ్రాయడం మంచిదేమో.

ఏమైనప్పటికీ ప్రజల కష్టాలు, అవసరాలు తెలుసుకునేందుకుగాను ప్రతి జిల్లాలోను నెలకు 10 రోజులు గ్రామాలలో పర్యటించదలచాను.

అవినీతి ఆరోపణలు బహుశా అతిశయోక్తులతో కూడుకున్నట్టివి. ఎక్కడో కొన్ని లోటుపాట్లు ఉండవచ్చు. ఆ లోపాలను తెలుసుకొని, వాటిని సరిదిద్ద ప్రయత్నిస్తాను.

ప్రణాళిక పథకాలద్వారా పెద్ద పెద్ద ప్రాజెక్టుల పనులు అమలు జరుగుతున్నాయి. కాని వాటి ఫలితాలు ఆశించినంతగా కనిపించడంలేదు. ఖర్చు చేస్తున్న వేలాది కోట్ల రూపాయలు ఏమవుతున్నవో తెలుసుకోవాలని చాలా ఆత్రంగా ఉంది.

ఆంధ్ర, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాలలోని పెద్ద ప్రాజెక్టులను కేంద్రం చేబట్టాలన్న విషయంలో ఇతర ముఖ్యమంత్రులు కూడా అంగీకరించినందుకు చాలా సంతోషంగా ఉంది.

కీ. శే. కళా వెంకట్రావు జీవితాన్ని గురించి వ్రాసిన పుస్తకాన్ని తమరు ఆవిష్కరించినందుకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీ నరసింహ పాయులూబాలను అభినందించారు. చక్కని కార్యాలయ భవనాన్ని నిర్మించినందుకు, పురపాలక సంఘాధ్యక్షుని, సభ్యులను అభినందించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు అర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ రాపు చంద్రరావు మంత్రులకు స్వాగతం చెప్పి, సన్మాన పత్రాలను చదివారు. మున్సిపల్ కమీషనర్ శ్రీ బి. వీరయ్య, కార్యాలయ భవన నిర్మాణపు నివేదికను చదివారు.

స్వాగత సన్మాన పత్రాలకి అర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ, అమలాపురం మంచి నీటి పథకం అమలు పద్ధతులలోను, స్కూలుకు గ్రాంటు విషయములోను పురపాలక సంఘంవారి నిజాయితీ పాటుమతితో పరిశీలించబడుతుందన్నారు. 4వ ప్రణాళికలో నిర్మాణ ఉత్పత్తి ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. పురపాలక సంఘాధ్యక్షుని, తదితరులను అభినందించారు. ప్రజలు స్వప్రయోజన త్యాగాలను చేయడం ద్వారా, 1975 లోపల ప్రజల చేసిన పనులకు ఆర్థికంగా ప్రభుత్వంలో సహకరించనందిగా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రమంత్రి శ్రీ ఎం. ఎల్. అప్పారావు, రిటైర్డు మున్సిపల్ చైర్మన్ శ్రీ కె. పాపు సుంతరావు ప్రభృతులు పంపిన సందేశాలను చదివారు.

అమలాపురంలో మంచి నీటి పథకం అమలు జరిపేందుకు తక్కువ పడిన రు. 20.83 లక్షలు సగము గ్రాంటుగాను, సగము ఋణముగాను మంజూరు చేయవలసిందని, స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఒక 'ఎక్స్‌రే' యంత్రమును ఏర్పాటు చేయించవలసిందని, ఉన్నత పాఠశాల భవన నిర్మాణమునకై కొనబడిన స్థలం ఖరీదు రు. 14,670 లో సగము గ్రాంటుగాను, సగము అప్పుగాను మంజూరు చేయించవలసిందిగాను ముఖ్యమంత్రికి సమర్పించిన సన్మాన పత్రంలో కోరబడినవి. శ్రీ బ్రహ్మానందరెడ్డికి సమర్పించిన స్వాగత సన్మాన పత్రంలో గోదావరి ఆనకట్టపై బ్యారేజి పథకాన్ని త్వరలో మంజూరు చేయించవలసిందిగా కోరబడినది.

శ్రీ కొల్లూరి చిన్న వెంకటరత్నం బహూకరించిన శ్రీ రాపుచంద్రరావు (ఛేంబర్) చిత్రపటాన్ని ప్రధాన సహకార శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు ఆవిష్కరించారు. శ్రీ రమణం రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

ఈ ప్రారంభోత్సవ సభకు డా. రామ్ కె. నేపా (కలెక్టరు), అమలాపురం, పీఠమర్లపుర్లేటికర్రు, సగరం, కొత్తపేట, ముమ్మిడివరం అధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు, శాసన సభ్యులు సర్వశ్రీ కె. సూర్యనారాయణ, పల్లా వెంకట్రావు, గణేశ్వరరావు, గంగిసెట్టి, మువ్వలక్ష్మి, ఎస్. కె. సి. పి. బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి. సర్వనారాయణరాజు, ప్రభృతులు పాల్గొన్నారు.

కాలేజి సంస్థేసు సంఘం, కోనసీమ అభివృద్ధి మండలి, ఆంధ్ర మహాజన సభల వారు. ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు.

ఆహారోత్పత్తి పథకాల ప్రగతికి ప్రతిబంధకాలు

స్వరణ్ సింగ్ వివరణ: ప్రణాళిక లక్ష్యాన్ని సాధించేందుకు భారీచర్యల ఆవశ్యకత

వ్యవసాయ కార్యక్రమాలను అమలుజరుపటానికి తదేక చర్యలు తీసుకొనవలసిన అవసరాన్ని గురించి కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నొక్కివక్కాణించారు.

లక్నో, జనవరి 16:

1960-61 రబీపంట తరుణంలో అత్యధికంగా ధాన్యాన్ని ఉత్పత్తిచేసిన-23 శాతం-ఉత్తరప్రదేశ్‌కు రాష్ట్రపతి కళాశాలలో బహూకరించే సందర్భంలో ప్రసంగిస్తూ కేంద్రమంత్రి పైవిధంగా పేర్కొన్నారు.

"ఇటీవల వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలు ఆశించినంత జోరుగా సాగటంలేదు. ప్రకృతి వైపరీత్యాలు మన పథకాలపై బాగా దెబ్బతీశాయి. మనకృషి లోపం కూడా లేకపోలేదు. నీటిపారుదల సక్రమ వినియోగము, ఎరువులపంపిణీ, మొక్కలరక్షణ, భూసార సంరక్షణ, సీటివాకంలో పాదుపు మొదలైన ముఖ్యమైన విషయాల్లో బాగా లోటుపాట్లు ఉన్నట్లు రాష్ట్రాలు భావిస్తున్నాయి.

ఇందులో చిక్కు లున్నమాట నిజమే. అయితే ఈ సమస్యలపై రాష్ట్రప్రభుత్వాలు శ్రద్ధగా ఆలోచిస్తూ దెనుకటిలోపాలు సర్దుబాటు అయ్యేటట్లు భవిష్యత్పథకాలను రూపొందించుకుంటున్నాయి." అని కేంద్ర మంత్రి చెప్పారు.

1960-61 లో ఖరీఫ్ ఉత్పత్తికి నిర్ణయించిన రాష్ట్రీకరణం పశ్చిమబెంగాల్‌కు బహూకరించబడుతుంది

ఈ ఉత్పత్తిలో పాల్గొన్న ఆహార వ్యవసాయశాఖ ఎక్స్‌టెన్షన్ కమీషనర్ శ్రీ వి. ఎన్. వర్మ మాట్లాడుతూ 1961-'62 నుంచి సంవత్సరం మొత్తంమీద అత్యధికంగా ధాన్యాన్ని ఉత్పత్తిచేసే రాష్ట్రానికి ఒక్క అవార్డు మాత్రం బహూకరించబడుతుందన్నారు.

ఇప్పుడు, ఇంకా కొంతకాలంవరకు గూడ వ్యవసాయమే ప్రధానలక్ష్యోపాయంగా పుంటుందంటూ, ఉత్పత్తిరేటు వృద్ధిచెందవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మంత్రి చెప్పారు. ప్రణాళిక మూడవసంవత్సరాంతానికి 47 లక్షల టన్నులు అధికంగా పండించాలని నిర్దేశించుకోగా అందులో 37 శాతం మాత్రమే సిద్ధించనున్నదని అయన తెలిపారు.

"ఇది చాలా ఆందోళనకరమైన విషయం. ఎందుచేతనంటే వ్యవసాయరంగంలో ఏమాత్రం వైఫల్యం కనిపించినా దాని పరిణామాలు చాలా దూరంపోయి. దానివల్ల స్వతంత్రగా ప్రణాళిక విజయానికే మొప్పం కలుగుతుంది" అని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

ప్రగతిమార్గాల్లో సేద్యం

అధునాతనకర విధానాలకు ఉపయోగించే టట్టు చేయటంలో మనరైతులకు లభించిన బోధనీయతం మనకు సార్వజనీనమైంటూ నిజే ద్రవ్యపు కొరత, నిర్మాణ సామగ్రి తగినంత సమకూరకపోవటం, తగినంతమంది సుశిక్షిత రైతు సిద్ధంగా లేకపోవటం ఈ మొదలైన చిక్కులున్నమాట నిజమేనని అయితే వీటిని ముందుగానే పసిగట్టి తగుచర్యలు తీసుకునే పక్షంలో వాటిని చాలావరకు అధిగమించవచ్చునని ఆహార వ్యవసాయమంత్రి సూచించారు.

ఉత్పత్తి కార్యక్రమాలను సమర్థంగా అమలు జరిపేటానికి ఆయన మూడుచర్యలు పేర్కొన్నారు.

1. వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించిన వివిధ రకాల అధికార అధికార సంస్థల కృషిని సమన్వయించాలి. 2. రైతులకు కావలసిన సన్నాయిలను సమయానికి అందజేయాలి. 3. అభ్యుదయకరమైన ఉత్పత్తి విధానాలను అమలుచేయటంలోరైతుకు వాటి సామర్థ్యాన్ని గురించి బోధించి నచ్చచెప్పాలి.' అన్నారు

సబ్సిడీలు

సబ్సిడీల విషయంలో ప్రాధాన్యతకలదైన చర్యలు కొంతకాలంవరకు సబ్సిడీలు యివ్వటం అవసరమని శ్రీ స్వరణ్ సింగ్ తెలిపారు. ఈవిధానాన్ని అయన సమర్థించారు

సైప్రస్ కలహాలు

గత మాసంలో సైప్రస్ దీవిలో పర్యకలహాలు విజృంభించి, కొంత జన నష్టం, ఆస్తి విధ్వంసాన్ని నష్టాలూ కలిగినవి. నాగరక జీవనం స్తంభించి పోయింది. చాలామంది దిగ్భ్రమకు చెందారు. అయితే ఇందులో ఆశ్చర్య పడవలసిన విషయం లేదని మనవి చేస్తున్నాను. సైప్రస్ దీవిలోని పరిస్థితులు మూడేండ్లబట్టి గమనించిన వాళ్లకు ఇలాగు జరిగి తీరుతుందని తెలుస్తూనే ఉన్నది. లండన్‌లో మూడేళ్ల క్రితం అప్పుడొకటిన రాజ్యాంగం నిలబడజాలదని విజ్ఞులకు చాలా రోజుల క్రితమే స్పష్టమయినది. ఈ లండన్ ఒప్పందం బ్రిటిష్, గ్రీక్, టర్కిష్ ప్రభుత్వాలవలన సైప్రస్‌మీద రుద్దబడినది. అప్పటి మట్టుకు ఎవరికీ వారు తమ తమ బాధలను దప్పించుకొనడానికి చేసిన పని అది. దాని ఇందు మూలంగా సైప్రస్ అల్లరులకు మూల కారణం ఏమాత్రం అరికట్టబడక పోవడం వలన సైప్రస్ అల్లరులకు వశమూడు దేశాలూ కూడ బాధ్యులనే చెప్పాలి. గ్రీక్, టర్కిష్ ప్రభుత్వాలు రెండూ కూడ ధైర్య సాహసాలూ, పరిజ్ఞానమూ ప్రకటించి ప్రస్తుత కలహాన్ని గ్రీక్—టర్కీ కలహంగా పరిణమించకుండా జాగ్రత్త తీసికొంటున్నవి. అయితే ఈ రెండు ప్రభుత్వాలకూ కూడ తగినంతగా పార్లమెంటరీ మద్దతు లేదు. కావున ఉభయత్రా కూడ ఏక్షణంలో నైనా రంగు చెడవచ్చు.

సైప్రస్ అల్లరులకు కారణం చరిత్రాత్మకంగా పరిశీలిస్తేనే అవగాహన అవుతుంది. నానాదేశ సంహితమైన వోటమాన్ సామ్రాజ్యం పీగిపోవడానికీ, ఆయా ప్రజలు గ్రీకులు టర్కులు వేర్వేరు దేశ ఖండలుగా రూపొందిందడానికీ, ఒకశతాబ్దానికి పైగా యుద్ధాలూ రాజ తంత్రాలు జరుగవలసి వచ్చినది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత డోడెకనీస్ దీవులు గ్రీస్ రాజ్యంలో చేర్చబడినవి. పోతే, సైప్రస్ దీవి ఒక్కటే గ్రీస్ దేశానికి దూరంగా నిలబడిపోయిన గ్రీక్ రాజ్యభాగం అయినది. ప్రజలలో 20 శాతం వున్న టర్కిష్ మైనారిటీ కూడ అక్కడ దిగబడి పోయినది. అధిక సంఖ్యాకులయిన గ్రీక్ నివాసులు సైప్రస్ గ్రీస్‌లో కలసి పోవాలని గట్టి పట్టుపట్టారు. మరి అక్కడి టర్కిష్ మైనారిటీ మాట ఏమిటి? వాళ్లను మేము జాల విమవం అంటూ బ్రిటిష్ అధికారులు సైప్రస్‌మీద హక్కులను చేబట్టి కూర్చున్నారు. ఒకవేళ వాళ్లు తమ అధికారాన్ని విడిచిపెట్టి ఉన్నప్పటికీ 'టర్కిష్ సమస్య' తీరిపోయేది కాదు. సైప్రస్ బ్రిటిష్ సామ్రాజ్యంలోనే మిగిలి ఉండడం మూలాన, 1922 గ్రీక్—టర్కీ యుద్ధం తర్వాత 1924 లో మిగతా దేశాలు గ్రీస్‌కుగాని, టర్కీకి గాని విగిపోయినట్లు విగిపోలేదు. కాని సైప్రస్‌లో గ్రీక్ దేశస్థులు బ్రిటన్‌తో పాలాం సాగిస్తున్న రోజులలో, సరిగ్గా 1924 ఒప్పందానికి ముందు గ్రీస్—టర్కీ దేశాల మధ్య ఎటువంటి సంఘర్షణలు ఏర్పడ్డవో, అదే రకమైన సంఘర్షణలు సైప్రస్‌లోవున్న గ్రీక్ దేశస్థులకూ, టర్కీ దేశస్థులకూ ఏర్పడ్డవి. ఇప్పుడు సైప్రస్‌లో ఈ రెండు వర్గాలకూ మధ్య సామరస్యం ఏర్పడుతుంటే చేపూ, గ్రీస్—టర్కీల మధ్య కూడా కలహాలు ఏర్పడి నట్లే యేళ్ల వెనుకటి స్థితికి తిరోగతి అయే అవకాశం ఉన్నది.

ప్రస్తుత సైప్రస్ రాజ్యాంగం అక్కడ పైన పేర్కొని సమకట్టినది. గ్రీక్ మెజారిటీకోసాలు టర్కిష్ మైనారిటీకి సమానత్వం ప్రసాదించ దలచినది. అదే సమయాన గ్రీక్ మెజారిటీకి స్వేచ్ఛ పరిపాలన నొసగినది. ఒక వైపు సైప్రస్‌కు స్వాతంత్ర్యం ప్రసాదిస్తూ, మరొక వైపు బ్రిటన్ గ్రీస్, టర్కీలకు రాజ్యాంగంలో కొన్ని భాగాలను నిర్మించవలసే హక్కులను ఇచ్చినది. కొన్ని శతాబ్దాలుగా టర్కులు ఆదీవిని పరిపాలించి ఉన్నారు; బ్రిటిష్ పరిపాలన జరిగిన 80 సంవత్సరాలూ టర్కులు గ్రీక్‌లతో సమానత్వం అనుభవించారు. నేడు వాళ్లు తమ స్థితిలో ఏమాత్రమూ తగ్గుదలకు ఒప్పుకోనడంలేదు. టర్కీ ప్రభుత్వం వారిని రక్షిస్తుందని ఆశిస్తున్నారు.

రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో మూడవ వంతు టర్కులకు ఇవ్వవలసి ఉన్నది. ఆ యా ఉద్యోగాలకు వారు తగినవారు కాకపోయినా వాళ్లకు మూడవ వంతు ఇచ్చి తీరాలంటే, మెజారిటీ ప్రభుత్వంమీద వాళ్లు అధికారం చెలాయించడానికి వీలవుతుందన్న మాట. ఇది సమాజంగా గ్రీకులకు కిట్టడం లేదు. టర్కుల మట్టుకు టర్కులు తమ హక్కులను మెజారిటీ వర్గమైన గ్రీకులు ఒణచి పెట్టుతారనీ, చివరకు ద్వీపం అంతా గ్రీకులకే వశం అవుతుందనీ భయపడుతున్నారు. అందుచేత రాజ్యాంగంలో ఎటువంటి సవరణలు చేయడానికీ వాళ్లు అడ్డు తగులుతున్నారు. ఇందువలన గ్రీకులు నిరాశ చెందవలసి వస్తున్నది. ఈ పరిస్థితుల ఫలితంగా తీవ్రవాదులకు మంచి అవకాశం ఏర్పడినది. ఆ కారణం వలననే గత మాసంలో అల్లరులు జరిగినవి. ఇవి శోచనీయమైనవే. కాని ఇంకా నయం. ఇరు పక్షాల కోపానికీ మధ్య బ్రిటిషువాళ్లు ఉండడం వలన కొంత తక్కువనే చెప్పాలి. లేకపోతే ఇంకా తీవ్రంగా ఉండేవి. లండన్‌లో జరుగబోయే సమావేశం విజయవంతం కాకపోతే ఈ అల్లరులు

సైప్రస్ దీవిలో ఇటీవల చెలరేగిన కలహ వాతావరణం అరికట్టడానికి బ్రిటన్, గ్రీస్, టర్కీ ప్రతినిధులు, సైప్రస్‌లో ఇరుపక్షాలకు చెందిన ప్రతినిధులు లండన్‌లో సమావేశం కాబోతున్నారు. వాలంగేళ్ల క్రితంలబోదించిన సైప్రస్ రాజ్యాంగాన్ని అక్కడ సమీక్ష చేస్తారు. ఈ కలహం ఎలా బయలు దేరింది, దాని పరిష్కారం ఎలా చేయవలసినది, ఈ విషయాలలో నిపుణులయిన ఈ వ్యాసకర్త సూచిస్తున్నారు.

ఇంకా తీవ్రంగా పరిణమించ గలదు.

ఇంతవరకు బ్రిటన్, గ్రీస్, టర్కీల మధ్యన మధ్యవర్తులవలన ఏమీ జరిగినట్టు తోచదు. ముందు ఈ దేశాల ప్రతినిధులు కలిసికొని వారి విధానాలలో ప్రధానాంశాలు చర్చించుకొని, తర్వాత సైప్రస్‌లోని గ్రీక్ టర్క్ ప్రతినిధులను అహ్వానించ దలచుకొన్నారు. పూర్వపు ఒప్పందపు హక్కులను ఈ మూడు దేశాలూ వదలుకొని, సైప్రస్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వాలని అధ్యక్షుడు మకారియోస్ అడుగుతున్న కోరికను ముగ్గురూ కూడ తిరస్కరిస్తారు. తమ మైనారిటీ వర్గానికి రక్షణ ఉండదని టర్కీ, తమ స్థావరాలీద హక్కులు కోల్పోవలసి ఉంటుందని బ్రిటన్, అటువంటి కోరికను మన్నిస్తే తిరిగి గ్రీకులకూ టర్కులకూ మధ్య భేదాలు వస్తవని గ్రీస్, మకారియోస్ ప్రతిపాదనను ఒప్పుకోరు.

సైప్రస్‌లోని టర్కులు తమకు దీవిలో కొంత భాగం వదిలిమ్మని, జనాభాలు ఆయా భాగాలలోనికి సర్దుకోవాలనీ వాంఛిస్తున్నారు. వెళ్ళిన నెలలో జరిగిన అల్లరుల తర్వాత గ్రీకులకు నమ్మశక్యం కాదయిన్నారు. ఇంత వరకూ టర్కీ పీళ్ల వాంఛను అవునుగాదేయు, కాదనలేదు. మరొక పద్ధతి ఎవరైనా ప్రతిపాదిస్తారేమో అని చూస్తున్నది. దేశ విభజన గ్రీస్‌కీ, బ్రిటన్‌కీ కూడ ఒప్పుదలే కావచ్చు. ఈ విభజన వలన గ్రీకులకు దీవిలో అయిదింట నాలుగు వంతులు వస్తవి. అందు చేత గ్రీస్ ఒప్పుకోవచ్చు. దీని అంతా స్వాతంత్రంగాను తటస్థంగానూ ఉండిపోకుండా ఇద్దరి చేతుల్లో ఉంటుంది. అందుచేత 'బ్రిటన్ ఒప్పుకోవచ్చు. ఇంక జనాభాలు సర్దుకొనే సంగతి—దీనికి కొంత ధన వ్యయం అవుతుంది. దీనికి ఇతర ధనవంతమైన నాటో దేశాలు సహాయం చేయవచ్చు, అల్లరులు లేకుండా ఉంటే మంచిదని.

కాని ఏ విధమైన పరిష్కారం చేయవలసి వచ్చినా, మొదట గ్రీకులు టర్కులు ఒప్పుకొనవలసి ఉంటుంది. వీళ్లమధ్య సామరస్యం ఏర్పడిననాడు సైప్రస్ ఒక విధ్వంసక శక్తిగా కాక, నిర్మాణాత్మక శక్తిగా పరిణ మిస్తుంది. సైప్రస్‌ను బాధిస్తున్నది 'వలస రాజ్య సమస్య' కాదు, దేశీయ సమస్య.

(ఫోరం సర్వీస్)

జులైలో నేగుత్తవ్యాపార నిరోధక సంఘం

కాంగ్రెసు అధ్యక్షుని సూచనపై ప్రభుత్వ చర్య త్వరలో మహలనోబిస్ సంఘనివేదిక

న్యూఢిల్లీ, జనవరి 16:

వ్యక్తి స్వామికరంగంలో గుత్తవ్యాపార ధోరణులను పరిశీలించి, నిరోధించేందుకు వచ్చే జులై మాసంలోనే ఒక కాపుదారీ యంత్రాంగం ఏర్పాటుకాగలదని విశ్వసనీయంగా తెలిసింది.

జాతీయ అదాయం సంపకంపై చాలా కాలంగా నెలకు చూస్తున్న మహలనోబిస్ సంఘం నివేదికమీద వచ్చే నెలలో సంతకాలు జరుగుతాయని కూడా అధికార వర్గాల ద్వారా తెలిసింది.

బ్రిటన్, ఇటలీలో గుత్త వ్యాపార నిరోధక సంఘాలు ఎలా పని చేస్తున్నదని పరిశీలించేందుకు కేంద్ర అర్థికశాఖ లాలాకు సీనియర్ అధికారి నొకరిని త్వరలో అక్కడకు పంపనున్నారు.

బ్రిటన్ గుత్త వ్యాపార నిరోధక సంఘం పద్ధతులలో ఒక యంత్రాంగం ఏర్పాటు చెయ్యాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ భువనేశ్వర్ కాంగ్రెస్ మీటింగులో సూచించారు. ప్రభుత్వం ఆ సూచనను ఆమోదించి అందుకు సంబంధించిన వివరాలు చూపించిస్తోంది.

"ఈ అధికారాలు కేవలం" అట్టి సంఘాన్ని నియమించి ప్రయోజనం ఉండదనీ, అది "సంపూర్ణాధికారాలతో శాసన రీత్యా ఏర్పాటైన సంఘం" అయిఉండాలనీ, వ్యక్తి స్వామిక రంగం సంస్థలలో ప్రభుత్వ పెట్టుబడులకు సంబంధించి, దాని పూర్తిగా చెలామణి కావాలనీ, పటిష్టమైన కాంగ్రెసు వారులు శ్రీ కామరాజు సూచించారని తెలిసింది.

మాము సూచించిన పంథాలో "జ్యాంగ్రెసుంది" "భవిష్యత్తైన చర్యలు" చేసుకొనటం అవసరమని కాంగ్రెసు అధ్యక్షుడు అర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి అందజేశారు.

మహలనోబిస్ సంఘం మునిసుదా నివేదికను ఆమోదించే నిమిత్తం వచ్చే నెలలో రాంఛీప్రాంతంలో సమావేశం అవుతుంది. కాంగ్రెసు పార్టీ సమ్యవాదం అన్న లక్ష్యంగా నిర్మాణంకొనడం ద్వారా ఈ పత్రికనికి చాలా ప్రాముఖ్యం లభిస్తోంది.

పరస్పర చర్చలద్వారా నదీజలాల సమస్య పరిష్కారం

ముఖ్యమంత్రి ధైర్యం: త్వరలో నాయక్‌తో మంతనాలకు సంసిద్ధత

హైదరాబాదు, జనవరి 16: ఒక్క నదీజలాల విషయంలోనే గాక, అంతరాష్ట్ర సమస్యలన్నింటి విషయంలో గూడా పరస్పర మంతనాలపల్ల, చర్చల ఎల్ల పరిష్కారం మార్గం సుసాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి నేడు ఇచ్చట పత్రికావిలేఖరుల గోష్ఠిలో విశదం చేశారు.

భువనేశ్వర్‌లో మైసూర్ సహరాష్ట్ర ముఖ్యమంత్రులతో జరిపిన మంతనాలనుగూర్చి విలేఖరులు ప్రశ్నించగా ఆయన ఇంకా ఇట్లా చెప్పారు: "అయా రాష్ట్రాలమధ్య మంతనాలకు, చర్చలకు నేను ఎప్పుడూ సిద్ధమే. అసలు ఇటువంటి అవకాశంకోసంనేనుఎదురుచూస్తూ వున్నాను. అది భువనేశ్వర్‌లో లభించింది. రాష్ట్రాలమధ్య సన్నిహిత సంబంధాలవల్ల దేశంలో ఐకమత్యం పెరుగుతుంది. మైసూరు మద్రాసు రాష్ట్రాలలో నా అనుభవాన్నిబట్టి నేను ఈ విషయం గట్టిగా చెప్పగలను."

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి బలిమెల కంట్రోలుబోర్డు సమావేశాన్నిగూర్చిగూడా ప్రస్తావించారు. ఆ బోర్డు సమావేశం కొద్ది కాలంలో ముగిసిపోయింది, తాను ఆ సమావేశానికి హాజరయ్యేందుకు సిద్ధం అయ్యేలోపలే, "అది ముగిసిందని, మీరు బయలుదేరవసరంలేదు" అని తనకు టెలిఫోన్‌లో తెలియజేయడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బీకేస్ మిశ్రా, ఆంధ్ర పీ. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఒకేరకపు సమస్యలవడంచేత ఈ సమావేశం ఇట్లా త్వరగా ముగియడం జరిగిందని చెప్పారు. దేశం అంతటా వాతావరణం ఈ పద్ధతిలోవుంటే ఎంతో బాగుంటుంది అన్నారు.

బలిమెల డాము పని సరిగ్గా జరుగుతున్నదని, ఉభయ రాష్ట్రాల ఉద్యోగులు, ఇంజనీర్లు సహకారంతో ఈ ప్రాజెక్టు పని నిర్విఘ్నంగా కొనసాగుతుందన్న ధైర్యం తనకు వున్నదని ముఖ్యమంత్రి విశదంచేశారు.

పీ. టీ. ఐ. వార్తాసంస్థ ఇట్లా తెలియజేస్తున్నది:

అన్నిరాష్ట్రాలకు లాభదాయకంగా వుండే విధంగా నదీజలాల సమస్యను గురించి మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించడంకోసం తాను ఆత్రపడుతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడిచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలవల్ల సత్ఫలితాలు కల్గుతాయన్న ఆశఖూడా తనకు వున్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇట్లా అన్నారు. "కృష్ణానీళ్లను పశ్చిమముఖంగా మళ్లించడం పట్టిదంటుగనూరి పని. మహారాష్ట్రంలో నిధ్యుత్పత్తి ల సమస్యను తీర్చుకోవానికి ప్రత్యామ్నాయమార్గాలను ఆలోచించుకోవలసి వుంది. ఈ కొరత తీరేందుకు అవసరమైన సహాయం చెయ్యడానికి ఆంధ్రరాష్ట్రానికు, మైసూరు సిద్ధంగా వున్నాయి.

"నదీజలాలు వృథాకాకుండా ఎట్లుపాటు కట్టలసయినా సరే కట్టుకోవచ్చని నేను మహారాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియజేశాను.

"నదీజలాల విషయంలో సమస్యీ మంతనాలు జరగడం అవసరమని శ్రీ నాయక్ సూచించగానే నేను అందుకు ఆమోదించాను."

"త్వరలోనే ఈ వివాదం అందరికి సంతృప్తికరంగా పరిష్కారంకాగలదని అనుకుంటున్నాను."



కేంద్ర మంత్రి సి. సుబ్రహ్మణ్యం యీ 13 న ప్రారంభోత్సవం జరిపిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నూతన భవనము

ఫిబ్రవరి 15 లోగా కాంగ్రెసు ఎన్నికలు

ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16: భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభ అన్ని విధాలా చరిత్రాత్మకమైనదని కాంగ్రెసు వాదులలో పునరుత్సాహ పరాన్ని జ్ఞప్తికి తెచ్చిన శ్రీ కామరాజు అధ్యక్షతను జయప్రదముగా జరిగిందని అన్నారు. భువనేశ్వర్ కాంగ్రెసుకు వెళ్ళేటప్పుడు మధ్యమార్గములో ఆంధ్ర ప్రజానీకము, భువనేశ్వర్ వెళ్లాక ఒరిస్సా ప్రజలు వారికి ఆపూర్వమైన స్వాగతము ఇచ్చారని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కార్యక్రమాన్ని నిర్ణయించడానికి కార్యనిర్వాహక సమితి సమావేశమవుతుందని, ఫిబ్రవరి 15 లోపలనే ఎన్నికలను పూర్తిచేయాలనే సంకల్పముపున్నదని ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికోద్యోగిగా నియమించబడిన మైసూరు రిసోర్సెస్ మంత్రి శ్రీ యం. వి. కృష్ణప్పనేవు వస్తున్నారని, సామరస్యవాతావరణములో వ్యవహారము జరుగగలదని, సభ్యత్వముపుబట్టి ఎవరు ఎన్నికైనదానికు అర్హులైతే అన్నిస్థానాలు రాగలవని ఇలదులో ఒకరి అధికస్థాన ఒకరి తక్కువ లేదు అనేదిలేదని ఆర్థికమంత్రి అన్నారు.

గ్రామోద్యోగుల కష్టనిష్టురాలు

త్వరలో మంతనాలు: ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 16: ఫిబ్రవరి 7 న ప్రత్యక్షనర్య జరపాలని నిర్ణయించుకున్న నిర్వాటును ఆలము జరపవద్దని ముఖ్యమంత్రి నేడు గ్రామోద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇంకా ఇట్లా అన్నారు: "నేను కూడా గ్రామముననుబనే. గ్రామోద్యోగుల కష్టనిష్ఠురాలు తీర్చడానికి ప్రభుత్వం అనమ్మతి చూపిస్తున్నదన్నదే ఇక్కడలేదు. విజమైన కష్టాలు, నిష్ఠురాలు వుంటే వాటిని ప్రభుత్వం తీరుస్తుంది."

"రివిన్యూమంత్రి గ్రామోద్యోగుల ప్రతినిధులను తమతో మంతనాలు జరపటానికి రావాలని ఆహ్వానించారు. రివిన్యూబోర్డు ప్రథమ సభ్యుడుకూడా ఈ సంప్రతింపుల్లో పాల్గొంటారు."

రాజధాని వార్తలు

ఉపఎన్నికల్లో కాంగ్రెసు విజయం

ముఖ్యమంత్రి విశ్వాసం

హైదరాబాద్, జనవరి 16: కంకిపాడు, కల్వకుర్తి, పాయల్పాడు నియోజకవర్గాలనుండి జరుగుచున్న ఉపఎన్నికలలో కాంగ్రెసు విజయం సాధించగలదనే నమ్మకాన్ని ముఖ్యమంత్రి వ్యక్తముచేశారు. అయితే కాంగ్రెస్‌గా వుండటం అవసరమని, భరోసా వనికిరాదని అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసు అపజయాలు గూర్చి మాట్లాడుతూ "ఎన్నికల్లో కాంగ్రెసు ఓడితే ఓడవచ్చునుగాని అభ్యర్థులు తరావతులు పిరాయించుకోవడము ఆశ్చర్యముగా వుందని చెప్పారు.

నిజాం షుగర్ ఫాక్టరీ రజతోత్సవాలు

హైదరాబాద్, జనవరి 16: అగ్రేయాసియాలోకల్లా పెద్ద పంచదార ఫాక్టరీ అయిన నిజాం చక్కెర ఫాక్టరీ రజతోత్సవాలు ఫిబ్రవరి రెండవవారములో జరుగగలవని నేడిక్కడ తెలిసింది.

నిరుడు జరుగవలసిన ఈ వుత్సవాలు చైనా దురాక్రమణవల్ల వాయిదావేయబడ్డాయి. షుగర్ నగర్‌లో భారీఎత్తున వుత్సవాలు జరుపుటకు ఏర్పాట్లు జరుగుచున్నాయి.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, జనవరి 16: ముగనిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ అజటాటి వెంకటరామయ్య జనవరి 16 న ఢిల్లీవెళ్లి 23 న తిరిగి వస్తారు.

రివిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి 17 న గుంటూరువెళ్లి 20 న వస్తారు.

పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి 17 న సిమాసమలో ఉప్పువెళ్లి 21 న తిరిగివస్తారు.

ప్రణాళికమంత్రి డాక్టరు పరి వెళ్లి 16 న ఢిల్లీ వెళ్లారు. 21 న ఉదయం హైదరాబాద్‌వెళ్లి 27 న తేదీకి తిరిగివస్తారు.

పరిశ్రమల మంత్రి శ్రీ యం. యస్. లక్ష్మీనరసయ్య జనవరి 17 న రాజమండ్రి వెళ్లారు. సర్వాధ్యక్ష ఉపన్యాసం రాజమండ్రి పేరుపుచిలువును తగ్గిస్తేస్తారు. తరువాత కాకినాడలో ఆయుర్వేదశిక్షణశాలను ప్రారంభిస్తారు అనంతరం 20 న మద్రాసు వెళ్లి 21 న చిత్తూరువెళ్లి పనులకు వెడతారు. ఆ మర్నాడు తిరుపతివెళ్లి 25 న తేదీన రాజధానికి తిరిగివస్తారు.

తిరుపూరులో త్యాగరాజ వుత్సవాలు

హైదరాబాద్, జనవరి 16: తిరుపూరు త్యాగరాజ గానకళా సమితివారి ఆధ్వర్యాన ఈ ఏడాది జనవరి 17 నుంచి 21 వరకు జరిగే శ్రీ త్యాగరాజస్వామివారి నవమి వార్షికోత్సవము సందర్భమున 21 వ తేదీన గోసేవీడుకు చెందిన నాదస్వర విద్వాంసుడు శ్రీషేక్‌హసన్‌కు సన్మానము ఏర్పాటు చేయబడింది. వుత్సవములను శ్రీ డి. ఎస్. శర్మ ప్రారంభిస్తారు. శ్రీ ఊటుకూరి సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారు.

18 వ తేదీన శ్రీ కె. సత్యనారాయణ శాస్త్రి తరంగ కాలక్షేపము. 19 న బిలుగు కలిరుదాసు నాదస్వరము వుంటుంది. కర్నాటక గాత్ర సంగీతపోటీలు సన్మానసభ శ్రీ సుంకరకనకారావు అధ్యక్షతను జరుగుతుంది. ప్రతిరోజు పురాణకాలక్షేపాలు హరికథలు, పాటలపోటీలు, సన్మానమార్పనలు ఏర్పాటుచేశారు.

షేక్సుపియర్ గ్రంథ ప్రదర్శనం

హైదరాబాద్, జనవరి 15: ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టరు డి. ఎస్. రెడ్డి 21 వ తేదీ సా. 5-45 లకు ఆర్. బి. వి. ఆర్. ఆర్. కళాశాలలో షేక్సుపియర్ గూర్చిన గ్రంథాల ప్రదర్శనమును ప్రారంభిస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ షేక్సుపియర్ శతవార్షికోత్సవ సంఘం ఈ ప్రదర్శనమును ఏర్పాటుచేశారు.

విజయవాడ అన్నదాన సమాజం కమిటీ

విజయవాడ, జనవరి 8: శ్రీ విజయవాడ అన్నదాన సమాజం కమిటీ సర్వసభ్య సమావేశం శ్రీ తేళ్లపాలు వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను జరిగినది. 1962 సం. ఆడిట్ లేఖలు ఆమోదించబడినవి. కార్యవర్గ సభ్యుల సంఖ్య 9 నుంచి 14 కు పెంచుటకు తీర్మానించబడినది. వచ్చే 3 సంవత్సరాలకు ఈ క్రింది వారు కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు:

అధ్యక్షులు: శ్రీ తేళ్లపాలు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు: శ్రీ గాన్నపాటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి: శ్రీ కాజా అయోధ్యరామయ్య, సహ కార్యదర్శి: శ్రీ మల్లెల శ్రీరామమూర్తి. సభ్యులు: శ్రీయుతులు బయ్యన భీమయ్య, కోరా వెంకట రామారావు, త్రిపురనేని నాగేశ్వరరావు, తేళ్లపాలు బాపనయ్య, పోకూరి వెంకటేశ్వర్లు.

సమాజంలో హాయిస్కూలు విభాగంలో ఒక పాఠశాలను నిర్వహించుటకు నిర్ణయించారు తీర్మానించారు.

గోవా విలీనీకరణ తప్పక జరుగుతుంది

ముఖ్యమంత్రి బందోడ్కర్ హామీ

పాంజిమ్, జనవరి 15:

మహారాష్ట్రలో గోవా విలీనీకరణ సమస్య సరియైన సమయంలో గోవా శాసనసభ ముందుకు తీసుకుని రాబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బందోడ్కర్ నేడు గోవా, డయ్యూ, డామన్ శాసనసభలో వెల్లడిచేశారు. ఇది ఖచ్చితంగా రాజ్యాంగబద్ధమైన చర్య అని, ఎవరూ తాత్సారచర్య తీసుకొనకుండా అడ్డగించలేరని ఆయన తెల్పారు.

గవర్నర్ ప్రసంగంపై జరిగినచర్చకు సమాధానమిస్తూ ఆయన ఈ విధంగా అన్నారు.

న్యాయశాఖామంత్రి శ్రీ టోనీ ఫెర్నాండీస్ పారిశ్రామిక ట్రిబ్యునల్ ముగ్గురుగా వాటికోసం పార్టుగురాష్ట్రాల సహాయాన్ని కోరకపోతే గోవాను పన్నులద్వారా వాటికయ్యేఖర్చును భరించాల్సి ఉంటుందని, గోవా విలీనం ఈ సమస్యను పరిష్కరించగలదని తెల్పారు.

ప్రారంభంలో శ్రీ ఏ. కె. ఉస్మాన్‌కర్‌ను ఉపసభాపతిగా ఎన్నుకున్నారు అధ్యక్ష అధికారుల పేర్లజాబితాను ప్రకటించారు. వారు శ్రీ ఆర్. ఏ. లోప్లీ, శ్రీ వి. కమల్‌కర్, శ్రీమతి ఉర్మిందా మాస్కారెన్‌హాస్, డాక్టర్ లొయిస్ బార్బోజా.

నేటిగవర్నరు శ్రీ లోప్లీ (ఎం. జి) ప్రారంభించారు. శ్రీ వాసుదేవ్ నర్మాలికర్ (యువ చెంట్ గోవన్) కూడా చర్చలో పాల్గొన్నారు.

సైప్రస్‌కు సమితి పరిశీలకుడు

సూత్రప్రాయంగా ఒప్పందం

ఐక్యరాజ్యసమితి, జనవరి 16: సైప్రస్‌కు సమితి పరిశీలకుణ్ణి నియమించాలనిగూర్చి సూత్రప్రాయంగా ఒప్పందం కుదిరినట్లు తెలియవస్తున్నది.

సమితి కార్యదర్శి శ్రీ థాంట్ కొద్ది రోజులక్రిందట అక్కడికి వెళ్ళినట్లే జనరల్ గ్యానిని సంప్రదించారని అభిజ్ఞులు భావిస్తున్నారు.

సైప్రస్ ప్రతినిధి శ్రీ రోస్సిడెస్ నిన్నకార్యదర్శి శ్రీ థాంట్‌తో రెండుసార్లు మంతనాలు జరిపారు.

తెన్నేటి ప్రభృతుల పట్ల విశేష గౌరవం

కాకినాడ ఉపన్యాసంపై ముఖ్యమంత్రి స్పష్టీకరణ

('ఆంధ్ర త్రిక ప్రతినిధి')

హైదరాబాదు, జనవరి 16: శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథం వంటి ప్రతిపక్ష నాయకులయందు తనకు విశేషమైన గౌరవం ఉన్నదని, తాను వారిని అగౌరవ పరిచే విధంగా ఎప్పుడూ ఏమీ అనలేదని, అనబోమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో విశదం చేశారు.

తమ కాకినాడ ఉపన్యాసాన్ని విస్పష్టం చేయవలసిందిగా అడుగగా ఆవాజినూ, ఆయన రాజమండ్రి పేరరు మిట్టల్ల బదిలీని వ్యతికించిన వారిని తాను 'గడ్డిపోచవంటి మనుష్యులు' అనలేదని చెప్పారు. తమపని ఉద్దేశాలను అంటగట్టే విమర్శకులు 'గడ్డిపోచవంటి మనుష్యులు' అని ఆయన అన్నారు. తమ ఉపన్యాసం వార్తా పత్రికలలోని ఒక వర్గంలో సరిగా నివేదింపబడలేదని, తప్పుగా కూడా వ్రాయబడిందని ముఖ్యమంత్రి తెల్పారు.

శ్రీ తెన్నేటి, శ్రీ సుందరయ్య వంటి ప్రతిపక్ష నాయకులు, ఈ సమస్యలో తనతో ఎంతమాత్రం ఏకీభవించని శ్రీ పట్టాభి రామారావువంటి తోటి కాంగ్రెసువారి పట్ల తనకు ఇంతగౌరవం ఉన్నదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతిపక్షాలను తాను ఎప్పుడూ గౌరవిస్తానని, ఆధ్యక్షనశాత్తు రాష్ట్ర శాసన సభలో చర్చల ప్రమాణం అత్యున్నతంగా ఉందని, అందుకు సంతోషిస్తున్నానని ఆయన చెప్పారు. ప్రతిపక్ష నాయకులను ఆయన అభినందించారు. "దివ్యాధాం, సుందరయ్య, పట్టాభిరామారావు వంటి సన్నులను గడ్డిపోచ వంటి మనుష్యులని ఎప్పుడైనా అంటానా? ఎప్పటికీ అనను" అని ఆయన తెల్పారు.

అదనపు భూమి శిస్తు చట్టానికి వ్యతిరేకంగా సత్యాగ్రహం జరుపదలచిన విషయమై ప్రస్తావిస్తూ ఆయన సత్యాగ్రహాన్నిగూర్చి ఆలోచించకూడదంటూ శ్రీ తెన్నేటి ప్రభృతులకు విజ్ఞప్తి చేశారు.

పంజాబ్ గవర్నరుగా హఫీజ్ ఇబ్రహీం

న్యూఢిల్లీ, జనవరి 16: పంజాబ్ గవర్నరుగా శ్రీ హఫీజ్ ఇబ్రహీంను నియమిస్తూ ఉత్తర్వులు మూడువారాలలోగా జారీ కావచ్చు. ప్రస్తుత గవర్నరు శ్రీ దాసుపోళ్ల స్థానం మార్చుకోరారని, మైసూరు కు సుముఖత వెల్లడించారని ఇదివరకే తెలియవున్నది. (ఎ. పి. ఏ)

సింగపూర్, జనవరి 15: హిందూమహాసముద్రంలో అమెరికా నౌకామౌకాబలం నౌకల సంచారంవల్ల ఏదేశానికి ప్రమాదం వుండదని అమెరికా పసిఫిక్ నౌకాబలం సేనాని అడ్మిరల్ హారీఫెల్ట్ నేడు ఇచ్చట విశదంచేశారు.

ఇజ్రేల్ నుండి రక్షణకు సమష్టి సైనికదళం

సూత్రప్రాయంగా అరబ్ రాజ్యాధినేతల సమ్మతి

కైరో, జనవరి 15: లెబనాన్ సిరియా పాలెస్టులకు నదీజలాలను మళ్ళించడానికి అరబ్‌లు ప్రయత్నిస్తే ఇజ్రేల్ ఎటువంటి దౌర్జన్యం కల్గించుకోకుండా నిరోధించేందుకు ఒక సమష్టి సైనిక దళాన్ని ఏర్పాటుచేయాలని అరబ్ రాజ్యాధినేతలు సూత్రప్రాయంగా అంగీకరించారని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవస్తున్నది.

జోర్డాన్ నదీజలాలను మళ్ళించడానికి ఇజ్రేల్ చేసుకున్న పథకానికి ప్రతి చర్యలను గూర్చి ఆలోచించడానికి అరబ్ రాజ్యాధినేతలు ఇక్కడ అధినాయక సమావేశాన్ని జరుపుతున్నారు.

నిన్న, నేడు, వారు సాలస్తీనా సమస్యలోని సైనికాంశాలనుగూర్చి రహస్యంగా మంతనాలు జరిపారు; జోర్డాన్ నదీజలాల మళ్ళింపు పథకాలను ఈ సమస్యలోని భాగంగా అళ్ళీచిస్తారని అభిజ్ఞవర్గాలు తెల్పారు. ఈ సమస్యా పరిష్కారానికి, ఉమ్మడి ప్రమాదాల నివారణకు అరబ్ సమైక్యత అవసరంకాబట్టి తమలో తమకున్న అభిప్రాయభేదాలను తొలగించుకోవటానికి వారు కృషి చేస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇంతవరకు తన ప్రభుత్వాన్ని గుర్తించని అరబ్‌రాజ్యాలు దానిని గుర్తించాలని యెమెన్ అధ్యక్షుడు శ్రీ సలాల్ అధినాయక సమావేశంలో విజ్ఞప్తిచేశారు.

జోర్డాన్ సైన్యాన్ని పటిష్టం చేయటానికి నిధులను సేకరించే సమస్యను సమావేశం పరిశీలించింది. దాన్ని సమస్యలను ప్రత్యేక సంఘాలకు ఉదహరించాలనే మొరాకో రాజు హాస్సేన్‌సూచన త్రోసివేయబడింది.

అధినాయక సమావేశం శుక్రవారం రాత్రి వరకు లేక శనివారం ఉదయంవరకు జరుగుతుందని అనుకుంటున్నారు.

సౌదీ అరేబియారాజు, యెమెన్ అధ్యక్షుని మధ్య సమావేశం ఏర్పాటు కావటానికి కృషి జరుగుతున్నది.

ఇమామ్ సైన్యాలకు శిక్షణ యిస్తున్న తన 30 మంది అధికారులు, సైనికోద్యోగులను ఉపసంహరించటానికి జోర్డాన్ కంగీకరించినట్టు తెలుస్తున్నది.

ఇజ్రేల్ ప్రధాని హెచ్చరిక

జోర్డాన్ నదీజలాల వినియోగానికి తాను చేసుకున్న పథకం విషయంలో ఎవరు జోక్యం కలుగచేసుకోవటానికి ప్రయత్నించినా ఆ ప్రయత్నాలను ఇజ్రేల్ ఛిన్నభిన్నం చేస్తుందని ఇజ్రేల్ ప్రధాని, రక్షణమంత్రి శ్రీ లెవీ ఎష్కోల్ నేడు అన్నట్టు ఇక్కడి నరేలంనుండి వార్త వెలువడింది.

'ఎడియట్ ఆరోనాట్' విలేఖరితో గోష్ఠి నల్పులూ అయిన అమెరికా ప్రత్యేకరాయబారి శ్రీ ఎరిల్ జాన్స్టన్ నదీజలాలు ఇజ్రేల్‌కు, పొరుగు రాజ్యాలకు కేటాయించబడ్డాయని, కైరోలో సమావేశమవుతున్న అరబ్‌రాజ్యాలు వివేకంతో మెలగి ప్రమాదకరమైన నిర్ణయాలకు దూరంగా ఉంటారని ఆశిస్తున్నానని అన్నారు.

మొరాకోరాజు నేడు కైరోను సందర్శించి అరబ్‌ను చేరుకున్నారు.

ఈ జిప్సీసేనాపతితో ఒక సమష్టిసైనిక బలాన్ని ఏర్పాటుచేయటానికి అరబ్ రాజ్యాధినేతలు అంగీకరించినట్టు కైరో వార్తాపత్రిక 'అల్ అరాం' నేడు ప్రకటించింది. సమైక్య అరబ్ రిపబ్లిక్ ఇరాక్ అధినాయకుని సేనాధిపతిగా నామినేట్ చేయటానికి ప్రయత్నించిందికాని సమావేశసభ్యులు ఈ జిప్సీ వారేసేనాధిపతిగా ఉండాలని పట్టుబట్టారు. సమష్టిసైనికదళం ఏర్పాటు, దానికి పనుల కేటాయింపు ఒక వారంలోగా పూర్తికావాలని అధినాయక కమావేశం సూచించింది. సమావేశ నిర్ణయం ఏ విధంగా అమలు అవుతున్నదీ పర్యవేక్షించటానికి ఒక ప్రత్యేకసంఘం ఏర్పాటు కావాలనే ప్రతిపాదనను సమావేశం ప్రస్తుతం పరిశీలిస్తున్నదని వార్తాపత్రిక వ్రాసింది.

నాగ భూమిలో కొత్త ప్రభుత్వం

జనవరి 24 న ప్రమాణస్వీకారం

కొహిమా, జనవరి15: నాగభూమిలో కొత్త ప్రభుత్వం జనవరి 24 న ప్రమాణ స్వీకారం చేయవచ్చునని, కొత్త శాసనసభ ఫిబ్రవరి 12 న సమావేశం కావచ్చునని తెలుస్తున్నది.

ఈ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో నిన్నటి వరకు ప్రకటించిన ఫలితాలనుబట్టి శ్రీ లుఓ పక్షానికే ఎక్కువబలం లభించేట్లు కన్పిస్తున్నది.

ఈ శాసనసభ మొత్తం స్థానాలు 46; ఇందులో 20 స్థానాలు నిన్నటివరకు శ్రీ లుఓ పక్షానికి లభించాయి.

శ్రీ లుఓ, అతని అనుయాయులు పోటీ లేకుండా నెగ్గారు.

బర్మా వ్యాపార ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, జనవరి 12: భారతదేశం నుండి మరికొన్ని వస్తువుల కొనుగోలు అవకాశాన్ని పరిశీలించడానికి బర్మాప్రభుత్వం తాకిన్ లూ అయే నాయకునిగా ముగ్గురు సభ్యుల వ్యాపార ప్రతినిధివర్గాన్ని న్యూఢిల్లీకి పంపుతున్నది.

ఈ కొనుగోలుబృందం వేరుశెనగనూనె, బట్టలు, తదితర వినియోగవస్తువులను కొనడానికి ఆసక్తిచూపుతున్నది. బర్మాప్రభుత్వం వాటికి స్టెర్లింగులలో డబ్బు చెల్లిస్తుందని తెలుస్తున్నది.

ప్రభుత్వ వ్యాపారసంస్థతో బర్మాప్రభుత్వం జరుపుతున్న మంతనాలు సంతృప్తికరంగా సాగుతున్నాయని ఇక్కడి బర్మావర్గాలు తెల్పాయి.

బర్మాప్రభుత్వం దేశవ్యాపారంలో చాలా భాగాన్ని తనచేతిలోకి తీసుకోవటంతో విదేశీ చిల్లరవర్తకులను బర్మాబజారులో వస్తువులు అమ్మకుండా నిరోధించారు. (నా సెస్)

మైసూరు హైకోర్టు ప్రధాన నాయమూర్తి

న్యూఢిల్లీ, జనవరి 15: మైసూరు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్రస్తుతం పనిచేస్తున్న న్యా. శ్రీ హోంబెగౌడను రాష్ట్రపతి ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు.

వ్యాపార సంస్థల్లో ఉద్యోగులు

భరత్‌రాం సూచనలు

అలీగఢ్, జనవరి 15: వర్తకులు తమ పాత్రను మరింత కట్టుదిట్టంగా నిర్వహించి అధ్యక్షులు సంపాదించినవారికి కుల, మత, కుటుంబప్రాదాలతో నిమిత్తం లేకుండా ఉద్యోగ సదుపాయాలు కల్పించాలని భారత, వాణిజ్య పారిశ్రామికసంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భరత్‌రామ్ విజ్ఞప్తిచేశారు.

"మన ప్రజాస్వామ్యం, మతంలేనిమిత్తం కాని విధానం విజయవంతం కావాలంటే మన విద్యావ్యవస్థను శీఘ్రగతిని విస్తరింపజేసి, దాని నాణ్యతను పెంచటం అవసరం. విద్యావ్యాప్తులు సంఖ్యను, ఉద్యోగ సదుపాయాలను పెచ్చించారి." అనికూడా ఆయన అలీగఢ్ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసంచేస్తూ సూచించారు.

విద్యా విధానాలను, కార్యక్రమాలను సమాజంలో వీలైన్కి వర్తించారికి విడిచిపెట్టటం తగదని, "విద్యా ప్రసంచానికి, వర్తక ప్రపంచానికి సద్య సన్నిహిత సంబంధాలు ఉండటం అత్యంత ఆవశ్యకమ" ని శ్రీ భరత్‌రామ్ తెల్పారు. ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను శీఘ్రంగా నిర్వహించటం దృష్ట్యా విద్యా విధానాన్ని సంభావించవలసి ఉంటుందన్నారు.

మానవీయ విలువలకు దూరంగా కేవలం సాంకేతిక విద్యా ప్రమాణాలను లభిస్తే పరచుకోవాలని శ్రీ భరత్‌రామ్ విజ్ఞప్తిచేశారు.

"విభిన్న సంస్కృతులతోనూ, బహుభాషలతోనూ విరాజిల్లిన ప్రాచీన సంస్కృతిని దాసాడుకుంటూనే, మన మాజీపరిపాలకులతో వచ్చిన ఇంగ్లీషు భాషయందు ద్వేషం ప్రదర్శించరాదు. శీఘ్రగతిని చిన్నదవుతున్న ప్రపంచంలో మనం ఇతర రాజ్యాలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకోవాలి, పండితులు, శాస్త్రవేత్తలు, పరిపాలకులు, వర్తకులు తమ విజ్ఞానాన్ని పరస్పరం లభించజేసుకోనడానికి ఇంగ్లీషుభాష ముఖ్యమైన సాధనం ఏ కారణంచేత దైనా మనం ఇంగ్లీషు ప్రమాణాన్ని తగ్గించుకోనటం లేదా దాని ప్రాముఖ్యాన్ని పరిమితం చెయ్యటం జరిగితే, సాంకేతిక ఆర్థిక రంగాలలో మన ప్రగతి కుంటుపడుతుందనటంలో సందేహంలేదు. అంతేకాక, మనదేశంలో వివిధ భాషా ప్రయుక్త రాష్ట్రాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించు కొనడానికైనా చాలాకాలం వరకూ మనకు ఇంగ్లీషు అవసరమవుతుంది." అని కూడా ఆయన అన్నారు.

తమిళనాడు కమ్యూనిస్టు సమితి నిర్ణయం

సి. పి. ఐ. కార్యవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 14: మద్రాసు రాష్ట్రంలో ఈ మారు జరుగనున్న పురపాలక సంఘాల ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను బలపరచాలంటూ తమిళనాడు కమ్యూనిస్టు సమితి చేసిన నిర్ణయాన్ని భారతకమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నేడు న్యూఢిల్లీలో సమర్థించింది.

పెరుగుతున్న జీవనవ్యయానికి అనుగుణంగా కార్మికులకు కరువుభత్యాన్ని ఇప్పించేందుకు దేశవ్యాప్తంగా సమ్మెనిర్వహించే నిర్ణయాన్ని కూడా కార్యవర్గం చర్చించింది. ఈ సందర్భంలో కార్యవర్గం త్వరలోనే ఒక తీర్మానాన్ని ఆమోదించవచ్చు.

తెనాలికి డా. గోపాలరెడ్డి రాక

తెనాలి, జనవరి 16: కేంద్ర సమాచార శాఖ మాజీమంత్రి డా. బెజవాడ గోపాలరెడ్డి నిన్నఉదయం ఇక్కడికివచ్చారు. రైల్వే స్టేషనులో సర్వ శ్రీ ఆలపాటి రవీంద్రం, డా. వేంకటేశ్వరరావు, ఆవుల గోపాలకృష్ణమూర్తి, రావిపాటి ఆంజనేయులు, సూరి, దేవర లక్ష్మీనారాయణ, దామర్ల సుబ్బారావు, ఆడపా రాధాకృష్ణమూర్తి గుంటూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రభృతులు డా. గోపాలరెడ్డికి స్వాగతం చెప్పారు. డా. గోపాలరెడ్డి గౌరవార్థం శ్రీ ఆలపాటి రవీంద్రం అల్పాహార విందు చేశారు. (స్వ. వి.)

23 కమ్యూనిస్టు పార్టీలలో చీలికలు

చైనాబలం పెరుగుతున్న సూచన

లండన్, జనవరి 16: చైనా అనుకూలుర చర్యలమూలంగా ప్రపంచంలో ఇంతవరకు 23 కమ్యూనిస్టు పార్టీలలో చీలికలు ఏర్పడ్డట్లు తెలియవస్తున్నది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చైనా ప్రభావం బలాన్ని పుంజుకుంటున్నదని, ఇప్పుడు చీలికలు ఏర్పడ్డపార్టీ లన్నీ కమ్యూనిస్టేతర దేశాల తాలూకువేనని, రష్యా ఇప్పుడు ఇందుకు ప్రతిక్రియనుగూర్చి ఆలోచిస్తున్నదని 'డెయిలీ టెలిగ్రాఫ్' పత్రిక వ్రాస్తున్నది.

శ్రీ యుతులు గోముల్కాల్, ఆల్ బ్రిట్స్ లతో సమన్వయ శ్రీ కృష్ణాన్ జరిపిన్న మంతనాల అంతర్యం ఇదేనని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇప్పుడు శ్రీ కాస్ట్రో మాస్కోయాత్రకు

రాష్ట్ర వార్తలు

చిత్తూరులో యాత్రికగృహం

మునిసిపల్ బడ్జెట్‌లో కేటాయింపు

చిత్తూరు, జనవరి 15 : చిత్తూరులో యాత్రికుల గుమ్మాన్ని నిర్మించుటకుగాను పురపాలకసంఘం బడ్జెట్‌లో కొంత మొత్తం కేటాయించబడినది.

గత శనివారం చేర్మన్ శ్రీ ఎం. ఎస్. రాజేంద్రన్ అధ్యక్షతన స్థానిక పురపాలక సంఘం బడ్జెట్ సమావేశం జరిగినది. 16 మంది సభ్యులు హాజరైనారు.

మున్సిపల్ కమిషనర్ శ్రీ ఆర్. రామానుజులునాయుడు అయారు చేసిన 1964—65 సంవత్సరపు బడ్జెట్ అందజేశారు, 63—64 సం. పు సవరించబడిన బడ్జెటును స్వల్పమార్పులతో పురపాలక సంఘం ఆమోదించింది. ఒక ట్రాక్టర్ లోడ్ బరువు వేసేందుకు తూనికల మొత్తం కేటాయించబడినది.

బడ్జెట్ వివరాలు:—1963—64 సంవత్సరపు సవరించబడిన బడ్జెట్టు సాధారణ పద్దులో క్రింద ప్రారంభనిల్వ రూపాయలు 322971. ఆదాయ పద్దుల క్రింద ఆదాయము రూ. 8,21,995. ఖర్చు 77,746. పోగా నిల్వ రూపాయలు 3,67,506 లో ముగియుచున్నది.

1964-65 జనరల్ బడ్జెట్టు అంచనాలు: సాధారణ పద్దులక్రింద ప్రారంభ నిల్వ రు. 3,67,506. ఆదాయం రూ.598035. ఖర్చు 8,09,190. అంతా నిల్వ 156357.

తూ. గో. జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యవర్గం

రాజమండ్రి, జనవరి 8 : తూర్పు గోదావరి జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘానికి రాసున్న సంవత్సరానికి క్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నికైనారు.

సర్వశ్రీ పి. బి. ముత్యాలరావు (వి. కొత్తూరు అధ్యక్షులు), ఎం. నరసింహస్వామి (బనారం), నలాది వీరాస్వామి (ధవళేశ్వరం), ఉపాధ్యక్షులు సిహెచ్. నాగేశ్వరరావు (గున్నేపల్లి—కార్యదర్శి, కనుపూరి సుబ్బారావు (రాజమండ్రి), జి. ఎస్. దియోనసస్ (నాగులపల్లి) సహాయ కార్యదర్శులు, జి. వి. రామకృష్ణశర్మ (తుని), ఎస్.ఎస్. ఎస్. రామచంద్రరాజు (ఇసుపకల్లి), జి. చిట్టెయ్య (తోరంగి), ఎ. వెంకటస్వామి (నేమవరప్పాడు), భమిడిపాటి సత్యనారాయణ (ముమ్మిడివరం), జి. వెంకటరత్నం (కైగాలపేట), యు. అమ్మిరాజు (లాస్యేశ్వరం), జి. జీవరత్నం (బొబ్బర్లంక), వి. దేవదత్తు (కడియం), ఆర్. ప్రసాదరావు (ములకల్లంక), పి. మహాలక్ష్మి (మండపేట) సభ్యులు. (స్వ.వి.)

శ్రీ కాటూరి కవి వరంతి

బందరు, జనవరి 15 : శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు స్మారక సమితి ఆధ్వర్యంలో నిన్న ఆదివారం ఇప్పుడు వివేకానంద మందిరములో జరిగినది.

ఆంధ్ర జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మొదలి నరసింహశర్మ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ గురిజాడ రాఘవశర్మ తమ ప్రసంగములో తెలుగు కవులలో ఈ యుత్సవం శ్రీ కాటూరి అన్నారు. అయిన కారణజన్ముడనీ అన్నారు. కవిపండిత పుష్పాల శివరావు "ఈ తరం వారికి ఆధునిక ఆంధ్ర కావ్యాలలో కాటూరివారి 'సాంధ్ర సుందరి' ఒక సమగ్రకావ్యమనేందుకు సందేహంలేదు. ఇది భారత దేశములోని అన్ని భాషలకు చెందిన వారికి కూడా తెలుగు ప్రాచీనత్వాన్ని చెప్పగలదు. ఆ ఘనత ఒక్క కాటూరి వారికే చెల్లుతుంది.''

శ్రీ మేడూరి సీతారామశాస్త్రి, చిలకమర్తి కృష్ణమాచార్యులు కూడా ప్రసంగించారు.

శ్రీ జనరాజ నరసింహరావు వారిలో తమ అనుభవాలను వివరించారు.

సన్నివేశంలో ప్రత్యేకంగా తయారు జేసుకున్న పద్యాలను వదివి కాటూరివారి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు.

రాజమండ్రిలో దైవ ప్రార్థనలు

రాజమండ్రి, జనవరి 15 : విశేషలింగం పురమందిర పాలక వర్గం అధ్యక్షులు ఆచార్య దాసెర్ల వెంకటరావు అధ్యక్షతన నిన్న ఉదయము 9—30 గం. లు మొదలు 11 గం. వరకు ప్రధాని నెహ్రూ ఆరోగ్యాభివృద్ధిని కోరుతూ, దైవ ప్రార్థనలు జరిగాయి. శ్రీ విశ్వనాథ ఘనపాఠీ (వేద ప్రవచనములు), జనాబ్ కాజీ భాజీ అసదుల్లాఖాన్ (కొరాన్), శ్రీ ముత్తంగి జగ్గారావుగార్లు ఈ ప్రార్థనలు నిర్వహించారు. శ్రీ ముట్నూరి సోమసుందరం వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

గుడివాడ మున్సిపల్ సమావేశము

గుడివాడ, జనవరి 9 : గుడివాడ పురపాలక సంఘ సమావేశం శ్రీ కె. రాజబాపయ్య అధ్యక్షతన గత సోమవారం జరిగింది. వార్డు విభజన విషయంలో శ్రీ కె. పి. రంగనాయకులు వేసిపెట్టిన ప్రతిపాదనలు మెజారిటీ సభ్యులు బలపరిచారు. శ్రీయుతులు పోలిసు కె. వెంకటరత్నం, వెంకటేశ్వర్లుగార్ల ప్రతిపాదనలు వీగిపోయాయి. శ్రీ జి. యస్. ఆర్. ఆంజనేయులును మునిసిపల్ స్టాండింగు కౌన్సిలరుగా నియమించుటకు తీర్మానించారు. (స్వ. వి.)

చుండూరు ప్రథమ స్థాయి బ్లాకు

మంత్రి డా॥ చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవం

గుంటూరు, జనవరి 15 : గుంటూరు జిల్లా చుండూరు గ్రామం ప్రథమస్థాయి బ్లాకును గత సరునాలం ప్రణాళిక మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ కె. రెడ్డెప్పగారు అధ్యక్షత వహించారు. సంచాయతీ సమితి అధ్యక్షుడు, గ్రామ యువజన సంఘం వారు, చుండూరు సంచారుతి అధ్యక్షులు నేతాలయ ధర్మకర్తలు రాజకీయ సంస్థలవారు మంత్రిగారి స్వాగత సత్కారాలు సమర్పించారు.

మంత్రి డా. చెన్నారెడ్డి స్వాగత సత్కారాలు సమాధానమిస్తూ, చుండూరు గ్రామానికి ముఖ్యమైనదిగా నీటి పరుపర సమస్యకు విషయమంలో ప్రభుత్వము తగిన సహాయం చేస్తుందన్నారు.

శ్రీయుతులు పస్నూరు వెంకట్రావు (ఎం. ఎల్. సి.), రావిపాటి అంజనేయులు, సుక్కిలినేని భగవంతరావుగార్లు ప్రసంగించారు. సంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వీరారెడ్డి, పుర ప్రముఖులు మంత్రి తదితరులతిథులను సందు చేశారు.

"గ్రంథాలయ వార్షికోత్సవము"

శృంగవరపుకోట, జనవరి 15 : విశాఖజిల్లా శృంగవరపుకోట స్థానిక గ్రంథాలయ వార్షికోత్సవము ఇటీవల జరిగినది. స్థానిక సంచాయతీ అధ్యక్షులు శ్రీ నూపాడ జగన్నాథం గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ పి. సూర్యనారాయణ, సభ కథ్యక్షత వహించారు. ప్రారంభోపన్యాసంలో శ్రీయుత సాంబశివరాజు (విశాఖ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్) గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. విశాఖజిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్రీ జయంతి రామ లక్ష్మణ మూర్తి విశాఖ జిల్లాలో లోకల్ లైబ్రరీ అథారిటీ సెక్రటరీ శ్రీ యస్. యస్. రెడ్డి, శ్రీ వేదుల సన్యాసిరావు, శ్రీ అర్యాదుల అప్పారావు, శ్రీ చుండూరి పట్టాభిరామయ్యగారు ఉపన్యసించారు. గ్రంథాలయ నిసేదికన్ శ్రీ నూపాడ గౌరునాయుడు సమర్పించారు.

సారస్వత, సాంస్కృతిక, ఆట పాటలు పాటేలు నిర్వహించబడినవి. శ్రీ ఉన్నవ వెంకటప్పయ్య బహుమతులు పంచిపెట్టారు. శ్రీ పి. సత్యరాజు వందన సమర్పణతో సభ జయప్రదముగా ముగిసినది.

శ్రీ గాడిచర్ల మధ్యమునిరావు మృతి

ప్రొద్దుటూరు, జనవరి 15 : వృద్ధ కాంగ్రెసువాది శ్రీ గాడిచర్ల మధ్యమునిరావు మొన్నరాత్రి మరణించారు. వీరికి భార్య ముగ్గురు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. (స్వ. వి.)



నాగిరెడ్డిపాలెంలో తొలిఎన్నికల దృశ్యం: దిమాపూర్ నియోజకవర్గంలో ఒకచోట ఓటర్లు బారులుతీరివున్నారు.

ఢక్కాలో కొన్నిచోట్ల హత్యలు, దహనాలు

ఢక్కా, జనవరి 16 : ఢక్కాసమీప ప్రాంతాలలో నేటిమధ్యాహ్నానికి గడచిన 12 గంటలలో కొద్దిచోట్ల గృహదహనాలు, లూటీలు, హత్యలు జరిగినట్టు వార్తలు వచ్చాయి. ఢక్కాలో రేయింబవళ్లు కర్ఫ్యూ విధించబడ్డది.

ఢక్కాలోను, పరిసరాలోను కీలకప్రాంతాలలో స్పెషలిస్టులను ఉంచారు. సంచార పోలీసు గస్తీదళాలు అల్లర్లు లేగిన అన్నిప్రాంతాలలో సహాయం కొనసాగిస్తున్నారు.

పోలీసులు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నేటి మధ్యాహ్నం అనేకమంది సంఘవిద్రోహులను అరెస్టుచేశారు.

పాత ఢక్కా పట్టణం, రాష్ట్రప్రాంతంలోని పెక్కుచోట్ల సంక్షేమ శిబిరాలను ఏర్పాటుచేశారు.

గాజాలో సమితి బలాలకు కొత్తసేనాని

గాజా, జనవరి 15 : గాజాలోని సమితి బలాల సైన్యాధిపత్యాన్ని లెఫ్టినెంట్ జనరల్ గ్యాస్ నేడు మేజర్ జనరల్ కార్లోస్ ఫ్లోరెస్‌కై వాధ్యతనిచ్చి (బెజిల్)కు అప్పగించారు.

వేసంగిలో నాసర్ మొరాకో యాత్ర

కెయిరో, జనవరి 16 : అధ్యక్షుడు శ్రీ నాసర్ మొరాకోరాజు శ్రీ హసన్ ఆహ్వానంపై వేసంగిలో కుటుంబంలోనూ పర్యటించడానికి అమోదించినట్లు తెలుస్తున్నది.

కంబోడియా తాటస్థ్యం

బ్రిటన్‌చే ముసాయిదా ప్రకటనలు తయారు

లండన్, జనవరి 15: కంబోడియా తాటస్థ్య రక్షణ వ్యవహారాన్నిగురించి బ్రిటన్ ముసాయిదా ప్రకటనలు తయారుచేసి వాటిని పరిశీలన నిమిత్తం రష్యాకు, కంబోడియాకు అందజేసింది అని లభిజ్ఞులు తెలియజేస్తున్నారు.

ఇండో చైనా రాజ్యాల తాటస్థ్య పరిరక్షణను గూర్చి కంబోడియా అధినేత శ్రీ సిహనూక్‌చేసి పుట్టిన ప్రతిపాదనలు సందర్భంగా ఈ ముసాయిదా ప్రకటనలు సిద్ధం చేయబడినాయట.

ప్రాథమిక పాఠశాలకు శంకుస్థాపన

తెనాలి, జనవరి 8 : ఇక్కడ శ్రీ గంటి శివయ్య మిడిల్ స్కూలు ఆవరణలో పురపాలక సంఘంవారు ఏర్పాటు చేయదలచిన ప్రాథమిక పాఠశాల నూతన భవనాలకు కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి గత శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు చేర్మన్ శ్రీ తవ్వా శ్రీరాములు అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీనివాసాచారి, శ్రీ ఎస్. ఎల్. నారాయణ, శ్రీ కన్నెగంటి రెడ్డమ్మ, ఆర్. అమ్మయ్యగార్లు ప్రసంగించారు. శ్రీమతి ఆర్. శేషమ్మ పాఠశాలకు రేడియో సెట్టును బహూకరించారు. కమిషనర్ శ్రీ ఎం. నూరుద్దీన్ వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

సాయుధబలాల వైద్య పరిశోధనా సంఘం

కేంద్రప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 16 : కేంద్ర ప్రభుత్వం రక్షణ పరిశోధన అభివృద్ధిసంఘం క్రింద పనిచేసే సాయుధబలాల వైద్య పరిశోధనా సంఘాన్ని నెలకొల్పింది. ఇది వైద్య పరిశోధనా సమస్యలను అమోదించి వాటిని వివిధసంస్థల పరిశీలనకు కేటాయిస్తుంది. వైద్యపరిశోధనా కార్యక్రమాన్ని సమన్వయ పరుస్తుందని ఒకప్రకటన వెలువడింది.

సాయుధబలాల వైద్యపరిశోధనా సంఘానికి సాయుధబలాల వైద్యశాఖ డైరక్టర్—జనరల్ అధ్యక్షుడు. సైన్యం నౌకా, వైమానిక బలాల వైద్యశాఖా డైరక్టర్లు, రక్షణ మంత్రిత్వశాఖ (ప్రధాన శాస్త్రజ్ఞుడు, సాయుధబలాల వైద్యశాఖాల కమాండెంట్, సర్జన్ సలహాదారు, వైద్య సలహాదారు ఎస్—అఫిషియో సభ్యులుగా ఉంటారు.

వైద్యపరిశోధనా రంగంలోని అరుగురు ప్రముఖులు కూడా సంఘంలో సభ్యులుగా ఉంటారు. రక్షణ మంత్రిత్వశాఖలోని వైద్య పరిశోధనా డైరక్టర్ సంఘానికి కార్యదర్శి. పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాలల డైరక్టరేట్‌లోని ఉపపరిశోధనా డైరక్టర్ సంఘానికి సంయుక్త కార్యదర్శి.

సంఘంలోని అనధికార సభ్యుల సభ్యత్వ వ్యవధి మూడేళ్లు.

డెటోనేటర్ పేలి ఇద్దరికి గాయాలు

హైదరాబాద్, జనవరి 16 : అనంతపురం జిల్లా, అక్కజాంపల్లి గ్రామంలో జనవరి 2 వ తేదీన డెటోనేటరు పేలి ఇద్దరు గాయపడినట్లు నేడు ఇక్కడికి వార్త అందింది. గాయపడిన లక్ష్మమ్మను, నుంకప్పను ఆస్పత్రిలో చేర్చారు. పేలుడు వస్తువుల చట్టముక్రింద పోలీసులు కేసు నమోదుచేశారు.

రాష్ట్రాలకు అదనంగా రు. 100 కోట్లు

1964-65 లో; అశోకమెహతా కృషి

న్యూఢిల్లీ, జనవరి 16 : రాష్ట్రప్రభుత్వాలకు 1964-65 ప్రణాళికంకు గాను కనీసం రు 100 కోట్లు అదనంగా లభించగలదని ప్రణాళిక సంఘము, ఆర్థికశాఖ ఇద్దరిలో కేటాయించిన దానిన్నై తెలిసింది.

ప్రణాళికసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతాలో రాష్ట్రాలు ముఖ్యమంత్రులు సర్దారు జరిపిన ఫలితంగా ఈ నిర్ణయం జరిగింది. రాష్ట్రాలకు అదనంగా కేటాయించాల్సిన సహాయ కరణ గురించి ఆర్థికశాఖకు శ్రీ అశోక్ మెహతా బాగా బట్టబయ్యారని తెలిసింది. ఇది ప్రణాళికలు నడుస్తున్న సంవత్సరం గనుక ప్రణాళికకాలం ఆధారంలోగా అడిగిన ఫలితాలు చేకూరాలంటే అదనంగా కృషి అవసరమని ప్రణాళికాసంఘం అంగీకరించింది. ఈ నెలాఖరున అర్థికమంత్రుల సమావేశం జరుగుతుంది. అప్పుడు తుది కేటాయింపులు గురించి రాష్ట్రాలకు తెలుపుతారు. (ఇ. పి. ఐ)

భారత కమ్యూనిస్ట్ పార్టీ పట్ల అదిత్ వైఖరి

కేంద్ర కార్యవర్గం విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 15 : ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ అదిత్ భారత కమ్యూనిస్టుపార్టీపట్ల ప్రదర్శిస్తున్న వైఖరి అసహ్యకరమైనదనీ, ఈ విషయంలో అయన చైనా చెప్పే అబద్ధాలను పట్టుకొని ఎంతక్రిందికి దిగజారిపోయే అంతకు క్రిందికి దిగజారి విమర్శచేస్తున్నారని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం నేడు అయనను విమర్శించింది.

ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ వైఖరి ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల దృష్టికి తెస్తూ, పోటీ పార్టీని పెట్టాలనే ఇండోనేషియా పార్టీవాదాన్ని అంతా ఖండించవలసి కోరింది.

భారత కమ్యూనిస్టు 'పార్టీలో చీలికలు తెచ్చేందుకు యత్నించేవారు ఎవరైనా, వారి ప్రయత్నాలను ప్రతిఘటించాలని భారత కమ్యూనిస్టులను హెచ్చరించింది.

భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తలపెట్టిన జాతీయ అసమ్మతి ప్రకటనకు ఈ కార్యవర్గం బలపరిచింది.

డా॥ జీవరాజ్ మెహతా

దిల్లీ, జనవరి 16 : భారత రాయబారి డా॥ జీవరాజ్ మెహతా నిన్న తమ అధికార పత్రాలను ఇర్జంతు అధ్యక్షుడు శ్రీ డివేలరాకు సమర్పించారు.

జాంజిబారులో ఉరులు వుండవు

కొన్నివార్తలను ఖండిస్తూ మంత్రి ప్రకటన

జాంజిబార్, జనవరి 15: జాంజిబార్‌లో నవంబరు 1న యిచ్చిన ప్రభుత్వం తాలూకు వారిని, వారిని బలపరచిన కొందరిని ప్రస్తుతం ప్రభుత్వం ఉరితీయడానికి సంకల్పించినట్లు ప్రచారంలోకివచ్చిన వార్తలు నేడు ఖండించబడినాయి.

"ఎటువంటి ఉరితీతలేమీ ఇక్కడ జరగవు" అని కొత్త ప్రభుత్వం తాలూకు ఒక మంత్రి అన్నారు.

జాంజిబార్‌లో తిరిగి పరిస్థితులు మామూలుకు వస్తున్నాయి. కొత్త ప్రధానిని బ్రిటిష్ హైకమిషనర్ కలుసుకుంటున్నారు. మంత్రివర్గంగూడా సమావేశం కాబోతున్నది.

స్వామి వివేకానంద 102 వ జయంతి

రాజమండ్రి, జనవరి 9 : స్వామి వివేకానందుల 102 వ జయంతి పురస్కరించుకొని, స్థానిక శ్రీ రామకృష్ణమిషన్ వారు స్వామి నిర్వికల్పానంద అధ్యక్షతన ఈనెల 6 తేదీనుంచి 12 తేదీవరకూ వారం రోజులు విజ్ఞానప్రచార కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదటిరోజు సాయంత్రం మధురకవి శ్రీ చేబ్రోలు చిన్నయలింగం శ్రీ వివేకానందుల బోధనలు గృహస్థ జీవితంలో ఉన్నవారు ధర్మప్రవర్తన కలిగియుండే విధంగా జీవనము నడపడి పెట్టేటిగా ఉన్నవని అనేక ఉపమానాలతో చెప్పారు. శ్రీ గండికోట సోమయాజులు కృష్ణరాయబారం హరికథ కాలక్షేపం చేశారు. (స్వ. వి.)

బి. డి. ఓ. లుగా తహసిల్దార్లు ?

బందరు, జనవరి 15 : బ్లాకులకు సంబంధించిన కార్యక్రమాలలో తగిన అనుభవం కల్గించవచ్చనే భావంతో ప్రస్తుతం తహశిల్దార్లుగా ఉన్నవారిని బి. డి. ఓ. లుగా నియమించబడారని, ప్రస్తుతం బి. డి. ఓ. లుగా పని చేస్తున్న వారిని తహశిల్దారులుగా మారుస్తారని తెలుస్తోంది.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.